జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 13 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 97 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: త్రయోదశి - 16:10:25 వరకు నక్షత్రంకృతిక - 25:17:55 వరకు కరణంగర - 05:57:56 వరకు, వణిజ - 16:10:25 వరకు పక్షంకృష్ణ యోగంసుకర్మా - 17:28:02 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

### విజేతల జాబితాలో ఖర్గే, తరుణ్ చుగ్

న్యూఢిల్లీ,జూన్12(ప్రజాజ్యోతి): రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు.

మిగతా1 2లో..

## మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

### నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత
### ఎన్నికలయ్యాక హైకోర్టును ఆశ్రయించాలని సూచన

న్యూఢిల్లీ,జూన్12(ప్రజాజ్యోతి): రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం

మిగతా 2లో..

# ఎవరు ఎక్కడైనా రావచ్చు..

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ, తెలంగాణలో పవన్ కల్యాణ్ పర్యటన, పోటీ సహా బీజేపీ నేతల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం వద్ద ఎటువంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. తనకు హిట్లర్ స్ఫూర్తని జరుగుతున్న ప్రచారంపై స్పష్టత నిచ్చారు.

ఇప్పటి వరకు బీజేపీ ఓటు చోరీ మాత్రమే చేసిందని, ఇప్పుడు సీట్ చోరీ కూడా మట్నదలుపెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదన్న రేవంత్‌రెడ్డి, ఇందులో రిటర్నింగ్ అధికారి కమలం పార్టీ కార్యకర్తలా వ్యవహరించారని ఆరోపించారు.

### శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ

- తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కేటీఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ తమకు ఆదర్శం అని ఎవరైనా చెబుతారా?
- మీనాక్షి సీట్ చోరీకి బీజేపీ కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోనూ సీఎం భేటీ



న్యూఢిల్లీ,జూన్12(ప్రజాజ్యోతి): తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు.. పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతి భద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్

మిగతా 2లో..



## సమ్మక్క-సారక్క బ్యారేజ్‌కు
# మార్గం సుగమం

### ప్రాజెక్టు ఎన్‌ఓసీ కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక చొరవ

- అంతర్‌రాష్ట్ర సత్సంబంధాలతో ప్రాజెక్టు అనుమతులకు వేగం
- సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ముంపు ప్రభావిత భూములకు చట్టబద్ధ పరిహారం చెల్లించేందుకు సిద్ధం
- 4.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు భారీ ఊతం
- రామప్ప-పాకాల లింక్ కాలువతో అదనంగా 30 వేల ఎకరాలకు సాగునీరు
- దేవాదుల ఆయకట్టు స్థిరీకరణ.. వందల గ్రామాలకు తాగునీటి ప్రయోజనం
- ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్ భేటీ
- సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి

సమ్మక్క సాగర్ విషయమై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ చర్చించారు. ప్రాజెక్టు కారణంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపునకు గురయ్యే భూములకు 2013 భూసేకరణ చట్టం లేదా గంపగుత్తగా జీఓల ఆధారంగా ముందస్తుగా పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఉత్తమ్ వివరించారు. ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలతో ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జలసంఘం ఆమోదించడం చేయడం లేదని అన్నారు. నిరభ్యంతర పత్రం ఇస్తే అనుమతి వస్తుందని తెలిపారు. 83 మీటర్ల ఎత్తుతో 6.7 టీఎంసీల సామర్థ్యంతో సమ్మక్క సాగర్ ఆనకట్ట నిర్మించనున్నారు. ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాలో 2.64 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించడంతో పాటు రామప్ప - పాకాల లింక్‌లో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించడం ప్రాజెక్టు లక్ష్యమని వెల్లడించారు.



హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): గోదావరి నదిపై నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క బ్యారేజ్ / సమ్మక్క సాగర్ ప్రాజెక్టు అనుమతుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు పడిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గురువారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి తో హైదరాబాద్‌లోని పార్క్ హయత్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఘనంగా స్వాగతించారు. అనంతరం రాష్ట్ర నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారుల బృందంతో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఛత్తీస్‌గఢ్?తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో నిర్మించ తలపెట్టిన సమ్మక్క?సారక్క ప్రాజెక్టుపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్ర జల సంఘం తుది

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం

### సిఎం రేవంత్ ప్రయాణిస్తున్న ఇండిగో బెంగుళూరుకు మళ్లింపు

హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా ఏర్పడ్డ ప్రతికూల వాతావరణంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న విమానాన్ని దారి మళ్లించారు.

హైదరాబాద్‌లో ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ నుంచి శంషాబాద్ వస్తున్న విమానాన్ని బెంగళూరుకు డైవర్ట్ చేశారు. రేవంత్‌రెడ్డి సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ నుంచి ఇండిగో విమానంలో బయలుదేరారు. హైదరాబాద్‌లో వర్షం కారణంగా ప్రతికూల పరిస్థితులు ఏర్పడటంతో విమానాన్ని బెంగళూరుకు మళ్లించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. చందానగర్, మియాపూర్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల, సనత్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, నాంపల్లి, అబిడ్స్, కోఠి, బషీర్‌బాగ్, నారాయణగూడ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి.పలుచోట్ల ఈదురుగాలులు వీస్తున్నాయి. వర్షానికి ప్రధాన రహదారిపైకి భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

## ముడిచమురు సరఫరాలో అంతరాయం

### ఒక్కో వాహనానికి 200 లీటర్లకు మించి అమ్మరాదు
### పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం

న్యూఢిల్లీ,జూన్12(ప్రజాజ్యోతి): పశ్చిమాసియా పరిణామాలతో ముడిచమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై నిషేధం విధించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఒక వాహనానికి

మిగతా 2లో..




## 25 నుంచి ఇంటింటి సర్వే గణన

- సర్ ప్రక్రియకు పార్టీలన్నీ సహకరించాలి
- ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడి
- రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): ఈ నెల 25 నుండి జరగబోయే ప్రత్యేక సమగ్ర సవరణ సర్వే కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందజేసి సర్వే కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ ఎన్నికల కమిషనర్ సి. సుదర్శన్ రెడ్డి కోరారు. శుక్రవారం బి ఆర్ కె భవన్ లోని సిఇఓ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని

మిగతా 12లో..



## యధాతథంగా సింగరేణి
# మెడికల్ బోర్డు

### పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించండి
### అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. త్వరలోనే సింగరేణి మెడికల్ బోర్డును యథావిధిగా ప్రారంభించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. మెడికల్ బోర్డును పారదర్శకంగా, వివాదరహితంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ బోర్డులో అక్రమాలు, మధ్యవర్తిత్వానికి తావులేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కొత్త బొగ్గు బ్లాకులను సాధించి మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అర్హులైన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని

మిగతా 2లో..

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

### రష్యాతో చమురు కోనుగోళ్లను సమర్థించిన జై శంకర్
### అమెరికా సుంకాల విధింపులో నైతికత లేదన్న మంత్రి



న్యూఢిల్లీ,జూన్12(ప్రజాజ్యోతి): పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలపై భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా విమర్శలు గుప్పించారు. రష్యా చమురును కొనుగోలు చేయమని 2022లో అమెరికా భారత్‌ను అభ్యర్థించిందని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల స్థిరీకరణ దిశగా రష్యా చమురు కొనుగోలు చేయాలని యూఎస్ చెప్పిందని అన్నారు. ఫిన్‌లాండ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా తమకు స్థిరమైన

మిగతా 2లో..

## గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా
# తెలంగాణ

### షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సులో శ్రీధర్ బాబు



హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఎఫ్‌టీసీసీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ 2026' సదస్సుకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా

మిగతా 12లో..

## రేవంత్ నియంతపాలనకు రోజులు దగ్గర పడ్డాయి

### ఇతర రాష్ట్రాల్లోలాగే తెలంగాణలోనూ కాంగ్రెస్ ఖతం
### కాంగ్రెస్ పార్టీకి ఈసారి డిపాజిట్లు కూడా దక్కవు
### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు జోస్యం

కరీంనగర్,జూన్12(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా

మిగతా 12లో..



# సంపాదకీయం

## బడిలోనే .. దేశ భవిష్యత్‌కు పునాది !

విద్యావైద్యమే పేదరిక నిర్మూలనకు సామాజిక పురోభివృద్ధికి దోహదపడతాయని సిఎం రేవంత్ రెడ్డి నీతి ఆయోగ్‌లో చెప్పిన మాటలు అక్షర సత్యాలు. కులరహిత సమాజానికి ఇది దోహదపడుతుందని కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఇది ఎంతవరకు ఆచరణ చేస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకునే సమయం వచ్చింది. స్కూళ్లు తెరవబోతున్నారు. గత రెండున్నరేళ్లుగా స్కూళ్లను ఏ మేరకు అభివృద్ది చేశారో చెప్పాలి. వసతి గృహాలు మృత్యుకుహరాలుగా మారాయి. యంగ్ ఇండియా స్కూళ్లు అంటూ ఊదర గొట్టడం కాకుండా ఉన్న స్కూళ్లను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ యంగ్ ఇండియా స్కూళ్లు కావాలనుకుంటే..వాటితో పాటు ఉన్న స్కూళ్లను బలోపతేం చేయాలి. స్కూళ్లను హాస్టళ్లను అనుసంధానించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దీనిగురించి పట్టించుకోవడం లేదు. పాఠశాలల తో వసతిగృహాలను అనుసంధానించి, సకల సౌకర్యాలు కలిగిస్తే...సిఎం రేవంత్ కోరుకున్న కులరహిత విద్యావిధానం సాధ్యమవుతుంది. అందుకు పెద్దగా పెట్టుబడులు అవసరం లేదు. ఇప్పుడు ఖర్చు చేస్తున్న బడ్జెట్‌లోనే కలెక్టర్లకు ఈ పని అప్పగించి పర్యవేక్షిస్తే సత్వర విజయం సాధించవచ్చు. ఎందుకంటే... స్వేచ్ఛా వాతావరణంలో ఆడుతూ.. పాడుతూ గడపాల్సిన బాలలు పనిలో బందీ అవుతున్నారు. అక్షరాలు దిద్దాల్సిన సమయంలో పత్తి చేలలో పనిచేస్తున్నారు. పుస్తకాల సంచీతో బడికి వెళ్లాల్సిన వారు హోటళ్లు, మెకానిక్ షెడ్లలో కార్మికులుగా మారుతున్నారు.. అక్షరాలు దిద్దాల్సిన చేతులతో బట్టీల్లో ఇటుకలను మోస్తున్నారు. అందుకు తల్లిదండ్రుల పేదరికమే ప్రధాన కారణం. చదువు ప్రాధాన్యంపై వారికి అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత ఇతర కారణాలని చెప్పవచ్చు. పేదరికం బాలల పాలిట శాపంగా మారకుండా ప్రతి ఒక్కరిని బడిలో చేర్పించే బాధ్యత గ్రామాలకు అప్పగించాలి. సర్పంచ్‌లను ఇందుకు బాధ్యులను చేయాలి. ఆర్థిక స్థోమత లేక,కుటుంబ పోషణ భారమై తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి బదులు పనులకు పంపిస్తున్నారు. కొందరు గొర్రెలు, పశువుల కాపరులుగా మారుతున్నారు. మరికొందరు బాలలు యాచకులుగా వీధుల్లో కనిపించడం ఆవేదన కలిగిస్తోంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ఎన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నా పూర్తిస్థాయి ఫలితాలు సాధ్యం కావడం లేదు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఇటుక బట్టిల్లో బాలలు కూలీలుగా పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల రిజిస్టర్‌లో పేర్లు ఉన్నా.. బాలలు మాత్రం పత్తిచేలల్లో, ఇటుకల బట్టీల్లో పని చేస్తుంటారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఇలా వందలాది మంది బాల కార్మికులను గుర్తించారు. ఈ క్రమంలో మళ్లీ స్కూళ్లు తెవరబోతున్న క్రమంలో పిల్లల సంఖ్య పెంచాలని విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఒక ప్రణాళిక లేకపోవడం వల్ల వారు పాఠశాల వరకు రాలేకపోతున్నారు. పిల్లలకు ఉచితంగా భోజనం కల్పిస్తున్నా ఆకర్శించలేకపోతున్నారు. ఇందుకోసం గ్రామస్థాయిలో సర్వే చేయిలి. స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలి. ఎందుకంటే దేశ భవిష్యత్ పాఠశాల నుంచే మొదలవుతుంది. ఆరోగ్యకరమైన సమాజం కావాలంటే చదువు కావాలన్న సంకల్పాన్ని నెరవేర్చడం అవసరం. ఇందుకోసం ప్రణాళిక అవసరం. వసతి గృహాల్లో వసతులు లేవు. అలాంటి వాటిని నడిపే బదులు గ్రామాల్లోనే తల్లిదండ్రుల వద్ద పిల్లలను అప్పగించి, స్కూళ్లకు పంపడం నేర్పించాలి. స్కూళ్లో పెన్సిల్ మొదలు, పుస్తకాలు బట్టలు, ఫీజులు ఉచితం చేయాలి. కులమతాలకు అతీతంగా చేసి మంచి భోజన వసతులు స్కూళ్లలోనే కల్పించాలి. అప్పుడు పిల్లలు ఇంటినుంచే స్కూళ్లకు వచ్చేందుకు ఇష్టపడతారు. తల్లిదండ్రులు కూడా ఇందుకు ఒప్పుకుంటారు. ఇది పెద్దగా బడ్జెట్‌తో కూడుకున్న పనికాదు. ఇప్పుడు హాస్టళ్లకు పెడుతున్న ఖర్చుతో దీనిని నెరవేర్చవచ్చు. ఇలా చేస్తే వారే రేపటి పౌరులుగా తయారవుతారు. మనం నేర్పిన నడవడిక, మనం తీర్చిదిద్దిన అక్షరాలు వారి జీవిత గమ్యానికి బాటలు వేస్తాయి. పిల్లలు ఎలా ఎదిగాలి, ఫలితాలు రాబట్టేలా ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించాలి. సమాజాభివృద్ధికి ఉపయోగపడే వ్యక్తిత్వ వికాసాన్ని పిల్లలు పుణికి పుచ్చుకునేలా బడిలోనే పునాది వేయాల్సి ఉంటుంది. గత అనుభవాలను మననం చేసుకుంటూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ బడి పట్ల సమాజానికి నమ్మకం కలిగేటట్లు కార్యాచరణ సిద్ధం చేస్తే మంచిది. ఇందుకు తల్లిడదండ్రులను, గ్రామంలో పెద్దలను పలకరిస్తే బోలెడు సమాచారం చెబుతారు. ప్రభుత్వ బడి బాగా నడుస్తుందంటే మన సమాజం బాగుపడ్డట్లుగానే భావించాలి. ఎందుకంటే ఇప్పటికీ ఇంకా ప్రభుత్వ బడి పట్ల నమ్మకం కలిగిన తల్లిదండ్రులు ఈ సమాజంలో ఉన్నారు. వాళ్ళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు నాలుగు అక్షరాలు, నైతిక విలువలు నేర్పే బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకోవాల్సిందే. ఆటంకాలు ఎన్నొచ్చినా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పినా.. పిల్లలకు తగు న్యాయం చేయటం కూడా ఉపాధ్యాయుల బాధ్యత. అలాగే పిల్లలకు బోధన చేసే ఉపాధ్యాయులకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు బడిలో పిల్లలకు బోధన మాత్రమే చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. పాస్ టార్గెట్లు పెట్టడం వల్ల పిల్లలలో సృజనాత్మకత దెబ్బ తింటుంది. బట్టీయ పద్ధతి వల్ల సృజనాత్మకంగా ఆలోచించటం మరచి భవిష్యత్తు అంతా ఎదుటి వాళ్ళ మీద ఆధారపడటం తప్ప తనంతట తను బతకడం అలవాటు లేని పరిస్థితులలోకి నెట్టివేయ బడతారు. ఇవన్నీ అధిగమించాలంటే ప్రభుత్వ సంకల్పమే ముఖ్యం. నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పిన అంశాలను ఆచరణలో పెట్టాలి. అందుకు అనుగుణంగా ముందు రాష్ట్రంలోని పాఠశాలల పరిస్థితులను తెలుసుకుని వాటిని బాగు చేయాలి. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపగలిగేలా పరిస్థితుల్లో మార్పు తీసుకుని రావాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీని కూడా అరికట్టాలి. లక్షల్లో ఫీజులు కట్టడం కోసం తల్లిదండ్రులు నానా యాతన పడుతున్నారు. ఇది తప్పాలంటే ప్రభుత్వ బడులు బలోపేతం కావాలి. అందుకు సంకల్పం ఉంటే మార్పు సాధ్యమే.

# ఎవరు ఎక్కడైనా రావచ్చు..



మొదటిపేజీ తరువాయి..

చెప్పాలన్నారు. తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా?మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

## రాజ్యసభకు 24మంది ఏకగ్రీవ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి..

గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే నాలుగు సీట్లు గెలుచుకోగా, గుజరాత్‌లోని నాలుగు సీట్లను కూడా ఎన్డీయే ఎగరేసుకుపోయింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ 3 సీట్లు గెలుచుకోగా, బీజేపీ ఒక సీటు దక్కించుకుంది. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 3 సీట్లు, రాజస్థాన్‌లోని 3 సీట్లలో రెండు సీట్లు బీజేపీ గెలుచుకుంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్‌లోని ఒక్కో స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. మేఘాలయలో ఎన్డీయే భాగస్వామి అయిన ఎన్‌పీపీ అక్కడి ఏకైక స్థానాన్ని గెలుచుకుంది. మహారాష్ట్ర, ఒడిశాలోనూ ఒక్కోసీటును ఎన్డీయే దక్కించుకోగా, తమిళనాడులోని ఏకైక స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకుంది.

## మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

మొదటిపేజీ తరువాయి..

కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరఫున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల ప్రక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.

# సమ్మక్క-సారక్క బ్యారేజ్‌కు మార్గం సుగమం

మొదటిపేజీ తరువాయి..

పరిశీలనకు తీసుకెళ్లేందుకు అవసరమైన అభ్యంతర రహిత పత్రం, ఎన్ఓసీ జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక విజ్ఞాపన పత్రాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి జలాల వినియోగం, పెండింగ్ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి, రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత కల్పించడం వంటి అంశాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సమ్మక్క?సారక్క బ్యారేజ్ తెలంగాణ రైతాంగానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని ఆయన వివరించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి గారు తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారని, అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు. ఈ పరిణామం సమ్మక్క-సారక్క ప్రాజెక్టు అనుమతుల ప్రక్రియలో కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర జల సంఘంలోని అంతర్‌రాష్ట్ర వ్యవహారాల డైరెక్టరేట్ మినహా మిగతా అన్ని ప్రధాన డైరెక్టరేట్ల నుంచి ప్రాజెక్టుకు ఇప్పటికే అనుమతులు లభించాయని మంత్రి వెల్లడించారు. ఎన్ఓసీ లేకపోవడం వల్ల మాత్రమే డీపీఆర్ తుది పరిశీలన నిలిచిపోయిన విషయాన్ని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ముంపు, బ్యాక్‌వాటర్ ప్రభావిత ప్రాంతాలపై ఇరు రాష్ట్రాల ఇంజినీర్లు ఇప్పటికే సంయుక్త సర్వే నిర్వహించారని మంత్రి తెలిపారు. మరింత ఖచ్చితమైన సర్వే కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందన్నారు. సర్వే ఖర్చుల కోసం రూ.9.883 కోట్లను 2026 ఏప్రిల్‌లో ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు విడుదల చేసినట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం బీజాపూర్ జిల్లాలో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావిత భూములు గుర్తించిన పక్షంలో చట్టబద్ధంగా పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే పరిహార మొత్తాన్ని ముందుగానే డిపాజిట్ చేసేందుకు కూడా తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మక్క,సారక్క ప్రాజెక్టు మూలాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకంలో ఉన్నాయని మంత్రి వివరించారు. గోదావరి నదిపై కంతనపల్లి వద్ద బ్యారేజ్ నిర్మించి ఎస్సారెస్పీ స్టేజ్?2 ఆయకట్టును స్థిరీకరించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందన్నారు. 2009 ఫిబ్రవరి 10న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.27 ద్వారా ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి లభించిందని, 2012 మార్చి 2న కేంద్ర జల సంఘం డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీటిపారుదలరంగ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రాజెక్టును పునఃరూపకల్పన చేశారని మంత్రి తెలిపారు. సాంకేతిక అధ్యయనాల అనంతరం బ్యారేజ్‌ను ములుగు జిల్లాలోని తూపాకులగూడెం వద్ద నిర్మించడం సాంకేతికంగా, ఆర్థికంగా మరింత ప్రయోజనకరమని తేలిందన్నారు. ఈ మార్పుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ముంపు ప్రభావం గణనీయంగా తగ్గిందని వివరించారు. సమ్మక్క-సారక్క బ్యారేజ్ ద్వారా గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించి ఎస్సారెస్పీ స్టేజ్?2 కింద 4.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించనున్నట్లు మంత్రి తెలిపారు. అదనంగా రామప్ప-పాకాల లింక్ కాలువ ద్వారా మరో 30 వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు.

# పాశ్చాత్య దేశాల ద్వంద్వ ప్రమాణాలు

మొదటిపేజీ తరువాయి..

సరఫరాదారుగా ఉందని కూడా మంత్రి జైశంకర్ తెలిపారు. యూఎస్ మాత్రం పరస్పర విరుద్ధ విధానాలను అవలంబించిందని అన్నారు. యూఎస్ నిర్ణయాలకు నైతిక ప్రాముఖ్యాన్ని ఆపాదించాల్సిన అవసరం లేదని కూడా అభిప్రాయపడ్డారు. అప్పట్లో అమెరికా భారత్‌ను ప్రత్యేకంగా అభ్యర్థించింది. చమురు మార్కెట్ స్థిరత్వం కోసం రష్యా చమురును కొనుగోలు చేయాలని చెప్పింది. ముడి చమురు ధరల లభ్యత, ధరల ఆధారంగా మేము కొనుగోళ్లు చేస్తాము' అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. రష్యా విషయంలో భారత్ మరీ ఉదారంగా వ్యవహరిస్తూ ముడి చమురు కొనుగోలు చేస్తోందన్న ఒక విలేకరి ఆరోపణపై మంత్రి ఈ మేరకు స్పందించారు. ఆ సమయంలో మార్కెట్‌లో ముడి చమురులో అధిక భాగం రష్యాకు చెందినదేనని అన్నారు. భారత్‌కు ఎంతోకాలంగా ముడి చమురును సరఫరా చేస్తున్న పశ్చిమాసియా దేశాల క్రూడాయిల్ ను ఐరోపా దేశాలు ఎక్కువగా కొనుగోలు చేసేవని చెప్పారు. ఆ పరిస్థితుల్లో తాము తమ దిశను మార్చుకోవాల్సి వచ్చిందని వివరించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నామని మొదట సుంకాలు విధించారు. ఆ తరువాత మళ్లీ వాటిని సడలించారు. కాబట్టి, ఇక్కడ ఏదో గొప్ప సైద్ధాంతిక ప్రాతిపదిక ఉన్నట్టు భావించకూడదు. ఇది నైతికతకు సంబంధించిన అంశంగా పరిగణించడం అనవసరం అని మంత్రి జైశంకర్ తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా రష్యా విషయంలో భారత్ అనుసరిస్తోన్న విధానంపై ఐరోపా దేశాలు చేస్తోన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. రష్యా చమురు కొంటున్నందుకు తమను ప్రశ్నిస్తోన్న ఆ దేశాలు విక్రయించిన ఆయుధాలతో ప్రత్యర్థులు భారత్‌పై దాడులకు ఉపయోగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈసందర్భంగా భారత్ దేశ ఇంధన ఎంపికలను ఆయన సమర్థించారు. అంతర్జాతీయ



ఇంధన మార్కెట్లను స్థిరీకరించేందుకు అమెరికానే రష్యా చమురు కొనుగోలు చేయమని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి రష్యాతో భారత్ మరీ సానుకూలంగా వ్యవహరిస్తోందని, ఆ దేశ చమురుపై అతిగా ఆధారపడుతోందని ఈ చర్చలో మంత్రికి ప్రశ్న ఎదురైంది. దానికి మంత్రి సూటిగా బదులిచ్చారు. భారతదేశ ప్రత్యర్థులకు ఐరోపా దేశాలు ఆయుధాలు అమ్మిన విషయాన్ని గుర్తుచేసి, స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భారత్ తయారుచేసిన ఆయుధాలతో ఏ ఐరోపా దేశం పైనా దాడి జరగలేదు. ఐరోపా ఆయుధాల విషయంలో కూడా నేను అలా చెప్పగలిగితే బాగుండేది. ఐరోపా ఆయుధాలు అమ్మింది. వాటిని భారత్‌పై దాడి చేయడానికి ఉపయోగించారు. ఇప్పుడే కాదు.. కొన్నేళ్లుగా అలా జరుగుతోంది. ఐరోపాను ప్రమాదంలో పడేసే పని ఏదీ భారతీయులు చేయలేదని పేర్కొన్నారు. అలాగే రష్యా చమురు విషయంలో భారత విధానంపై మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇక్కడ నేను రెండు విషయాలు గమనించాను. మేం ధర, లభ్యత ఆధారంగా చమురు కొనుగోలు చేస్తాం. ఆవిధంగా చూసుకుంటే.. అప్పుడు మార్కెట్లో లభించే చమురులో అధికభాగం రష్యాకు చెందినదే. మరోవైపు మాకు ఎప్పటినుంచో చమురు సరఫరా చేసే పశ్చిమాసియా నుంచి అప్పుడు ఐరోపా చమురు కొనుగోలు చేసింది. ఈ పరిణామాల ఆధారంగానే మేం నిర్ణయాలు తీసుకున్నాం అని మంత్రి జైశంకర్ వెల్లడించారు. ఆంక్షలు, వాణిజ్యం, ఇంధన భద్రత విషయంలో పశ్చిమదేశాల విధానాలలో ఉన్న వైరుధ్యాలను ప్రశ్నించారు. పక్షపాత ధోరణితో వ్యవహరించడాన్ని ఆయన తప్పుపట్టారు. జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రత, ఆర్థిక అంశాల ఆధారంగానే భారత ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు ఉంటాయని స్పష్టంచేశారు.

## యధాతథంగా సింగరేణి మెడికల్ బోర్డు

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. శనివారం మంచిర్యాలలో 335 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారానికి న్యాయ నిపుణుల సలహాలతో ముందుకు సాగుతున్నామని భట్టి చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిలో మొత్తం 2,657 ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ఇందులో 2,102 కారుణ్య నియామకాలు, 555 ప్రత్యక్ష ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. కారుణ్య నియామకాల కోసం వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచినట్లు వెల్లడించారు. 40 వేల మంది సింగరేణి ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ప్రమాద బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల కోసం రూ.10 లక్షల ఉచిత సహజ మరణ బీమా అమలు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమాతో పాటు బోనస్ చెల్లిస్తున్నామని డిప్యూటీ సీఎం చెప్పారు. గత రెండేళ్లలో సింగరేణి కార్మికులకు రూ.1,500 కోట్ల లాభాల వాటాను పంపిణీ చేసినట్లు తెలిపారు. సింగరేణి ఆస్పత్రులను ఆధునికీకరిస్తున్నామని, గోదావరిఖనిలో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎసిబికి చిక్కిన ఎంపిడివో, ఎంపివో

### లంచం తీసపుకుంటుండగా పట్టివేత
### పటాకులు కాల్చి సంబరం చేసుకున్న గ్రామస్థులు

మహబూబాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): భూమి లేఅవుట్ అభివృద్ధి పనులకు లంచం తీసుకున్న ముగ్గురిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సిములపేట మండలానికి చెందిన ఎంపీడీవో రాధిక, ఆమె కుమారుడు నాగార్జున, ఎంపీవో యాకయ్యపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. మండలంలోని పద్మావతిగూడెం గ్రామంలో లేఅవుట్‌కు సంబంధించిన భూమిని గ్రామ పంచాయతీ వద్ద తాకట్టు పెట్టేలా పంచాయతీ సచివాలయానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బాధితుడు ఎంపీడీవో రాధికను, ఎంపీవో యాకయ్యను సంప్రదించాడు. దీంతో వారు లంచం డిమాండ్ చేయడంతో శుక్రవారం ఎంపీడీవో కుమారుడు నాగార్జునకు మొత్తం 45 వేల రూపాయలు అందజేశాడు. దీంతో అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు ముగ్గురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కాగా ఎంపీడీవో రాధిక ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో స్థానికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

## నగర జిమ్‌లలో స్టెరాయిడ్స్ వినియోగం

హైదరాబాద్,జూన్12(ప్రజాజ్యోతి): మహానగరంలోని జిమ్‌లలో అక్రమంగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల విక్రయంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నగర సీపీకి ఎమ్మెల్యే రాజా సింగ్ శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. త్వరగా కండలు పెంచుకోవాలని యువతను కొందరు ట్రైనర్లు, కోచ్‌లు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఈ ఇంజెక్షన్ల వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమన్నారు. ఇలాంటి జిమ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నగర సీపీని గోషామహల్ ఎమ్మెల్యే కోరారు. జిమ్‌లలో అనాబాలిక్ స్టెరాయిడ్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయం, వినియోగం వేగంగా పెరుగుతోందని రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఇది యువత ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని తెలిపారు. స్టెరాయిడ్‌ల వాడకం వల్ల గుండె, కాలేయం, హార్మోన్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కొందరు జిమ్ నిర్వాహకులు, ట్రైనర్లు అక్రమంగా ఈ ఇంజెక్షన్ల సరఫరాలో పాల్గొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని నగర పోలీస్ కమిషనర్ దృష్టికి ఎమ్మెల్యే రాజాసింగ్ ఈ లేఖ ద్వారా తీసుకెళ్లారు. నగరంలోని జిమ్‌లపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించాలని సీపీకి గోషా మహల్ ఎమ్మెల్యే సూచించారు. స్టెరాయిడ్ ఇంజెక్షన్ల సరఫరా, పంపిణీ చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. ఈ తరహా చర్యలకు పాల్పడే నిందితులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. యువతకు స్టెరాయిడ్‌ల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. అక్రమ స్టెరాయిడ్ మాఫియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీని ఎమ్మెల్యే రాజా సింగ్ కోరారు. యువత ఆరోగ్యాన్ని కాపాడేందుకు కఠిన చర్యలు అవసరమని ఆ లేఖలో సీపీ సజ్జనార్‌కు ఎమ్మెల్యే రాజా సింగ్ తెలిపారు.

## ముడిచమురు సరఫరాలో అంతరాయం

మొదటిపేజీ తరువాయి..

రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్‌ను నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా బల్క్ ఇంధన ధరలు, రిటైల్ ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా డీజిల్ ధర పెట్రోల్ బంకుల్లో లీటర్‌కు రూ.95.20గా ఉండగా.. బల్క్ ధర రూ.134.50 పలుకుతోంది. దీంతో ఇటీవల కొన్ని పరిశ్రమ వర్గాలకు చెందిన, వాణిజ్య వినియోగదారులు బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచి కాకుండా పెట్రోల్ బంకుల నుంచి ఎక్కువ మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు అసాధారణ స్థాయిలో పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో రిటైల్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ తాజా ఆదేశాలిచ్చింది.

పరిశ్రమ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. అంతేగాక, పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశించింది. ఈ డీజిల్‌ను పునర్‌విక్రయించకూడదని సూచించింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని పెట్రోలియం మంత్రిత్వశాఖ తమ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

**CHANGE OF NAME**

I, **MOHAMMED AREEFODDIN, S/O MOHAMMED BURHANODDIN** (old name) born on 05-11-1971 at Nalgonda earlier was Holding Passport No. J8988059 DT: 24-10-2011 hereby changing my Name and henceforth in future I would be known as MOHAMMED ARIFUDDIN, S/O MOHAMMED BURHANODDIN (new name) H.No. 4-9-285/A, RTC Supervisors Colony, Hayatnagar, RR Dist-501505 Telangana State.

**DECLARANT.**
**MOHAMMED ARIFUDDIN**
**S/o MOHAMMED BURHANODDIN**

**Place: Hayatnagar**
**Date: 12-06-2026**

**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
(తెలంగాణ ప్రభుత్వ రంగసంస్థ)
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు : 03/2026-27**

వివరాలు : CE/OP/రూరల్ జోన్ యొక్క 01/26-27కి రెండవ పొడిగింపు మరియు 02/26-27కి మొదటి పొడిగింపు. 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం : 15.06.2026న 14:00 గంటల నుండి. 2. ఆన్‌లైన్ బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ & సమయం : 22.06.2026న 14:00 గంటల వరకు. 3. బిడ్ సమర్పించుటకు చివరి తేదీ & సమయం : 22.06.2026న 14:30 గంటల వరకు. 4. డిడిలు/BGలతో కూడిన హార్డ్ కాపీల సమర్పించుటకు చివరి తేదీ మరియు సమయం: 23.06.2026న 14:00 గంటలకు. 5. టెక్నికల్ బిడ్ తెరిచే తేదీ & సమయం : 23.06.2026న 15:00 గంటలకు. 6. ప్రైస్ బిడ్ తెరిచే తేదీ & సమయం : 30.06.2026న 15:00 గంటలకు. వివరాలు: CE/Op/రూరల్ జోన్ యొక్క కొత్త స్పెసిఫికేషన్ నంబర్లు: 05/2627, 06/2627, 07/2627 (W/S కోసం కేటాయించబడింది), 08/26-27 (SC కోసం కేటాయించబడింది), 09/26-27, 10/26-27 (SC కోసం కేటాయించబడింది), 11/26-27, 12/26-27, 13/26-27, 14/26-27 మరియు 15/26-27 (SC కోసం కేటాయించబడింది). 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం : 13.06.2026న 14:00 గంటల నుండి. 2. ఆన్‌లైన్ బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ మరియు సమయం : 27.06.2026న 14:00 గంటల వరకు. 3. బిడ్ సమర్పించుటకు చివరి తేదీ & సమయం : 27.06.2026న 14:30 గంటల వరకు. 4. డిడిలు/BGలతో కూడిన హార్డ్ కాపీలను సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 29.06.2026న 14:00 గంటలకు. 5. టెక్నికల్ బిడ్ తెరిచే తేదీ మరియు సమయం : 29.06.2026న 15:00 గంటలకు. 6. ప్రైస్ బిడ్ తెరిచే తేదీ మరియు సమయం: 06.07.2026న 15:00 గంటలకు. ఈ విషయానికి సంబంధించి తదుపరి సమాచారాన్ని www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org వెబ్‌సైట్ నుండి చూడవచ్చును లేదా CE/Op/Rural Zone, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్ కార్యాలయాన్ని సంప్రదించండి. ఫోన్ నం. 040-29301311.

సం/-. చీఫ్ ఇంజనీర్, ఆపరేషన్, రూరల్ జోన్, TGSPDCL, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్.
DIPR.NO. 4160-PP/CL/ADVT/1/2026-27 తేదీ: 12.06.2026

## గొల్లాపూర్‌లో ఆరోగ్య శిబిరం



**సోనాల, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలంలోని పార్డి (కె) గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లాపూర్ గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో టీబీ విముక్తి భారత్‌లో భాగంగా సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గ్రామ సర్పంచ్ ఛోహన్ వినోద్ సింగ్, ఆధ్వర్యంలో డీ టి సి ఓ ( ఱజూ ) డాక్టర్ సుమలత అదిలాబాద్ వారిచే, టీబి (క్షయవ్యాధి)గస్తులకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగింది.

గ్రామ సర్పంచ్ చౌహన్ వినోద్ సింగ్ మాట్లాడుతూ వ్యాధి ఏదైనా నివారణ మాత్రమే కీలకమని, డాక్టర్ సలహాలను పాటిస్తూ, ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అశోక్, గ్రామ పెద్దలు నగేష్, దత్తు, హెల్త్ సూపర్వైజర్ ఉత్తమ్, ఏఎన్ఎం ఉష, గోవింద్, ఆశా వర్కర్లు ప్రేమల, జనాబాబు, రాధా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాల పేరుతో రైతుల దోపిడీ?..

### ఆసిఫాబాద్ జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాలపై తీవ్ర ఆరోపణలు

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జూన్ 12 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు ఫర్టిలైజర్ దుకాణాలు పత్తి విత్తనాల విక్రయాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పక్కనపెట్టి, రైతుల అవసరాన్ని అవకాశంగా మార్చుకొని అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వర్షాకాల సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు విత్తనాల కోసం దుకాణాల చుట్టూ తిరుగుతుంటే, కొందరు వ్యాపారులు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తూ రైతుల జేబులను ఖాళీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బిల్లులు ఇవ్వకుండా, ధరల వివరాలు స్పష్టంగా వెల్లడించకుండా విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో నలిగిపోతున్న రైతులకు విత్తనాల ధరల భారం మరింత కష్టాలను తెచ్చిపెడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా? లేక తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా? అనే ప్రశ్నలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. ఫర్టిలైజర్ దుకాణాల్లో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న ఈ వ్యవహారంపై వ్యవసాయ శాఖ, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు తేలితే సంబంధిత దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.: "పత్తి విత్తనాల పేరుతో రైతుల దోపిడీ?.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?"

## వైద్య కళాశాల విద్యార్థులకు ఆరోగ్య సేవలపై అవగాహన కార్యక్రమం



**మంచిర్యాల, 12,జూన్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య కళాశాల విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ మరియు దాని అనుబంధ సంస్థలు అందిస్తున్న వైద్య సేవలపై అవగాహన కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, జిల్లాలో అందిస్తున్న ఆరోగ్య సేవలు, ప్రైవేటు ఆసుపత్రుల పాత్ర, వాటికి అనుబంధంగా పనిచేస్తున్న వైద్యులు అందిస్తున్న సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలు, ప్రభుత్వ వైద్య వ్యవస్థ ద్వారా అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ప్రారంభించి మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు ఆరోగ్య రంగంలోని ప్రభుత్వ సేవలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ఎం.డి. రషీద్ వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలు విధానం, ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో వైద్య కళాశాల సిబ్బంది శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో స్పందించిన శ్రీరాంపూర్ ఎఫ్ అండ్ ఏ విభాగం సిబ్బంది

### - ప్రమాదంలో గాయపడిన చిన్నారికి రూ.57 వేల ఆర్థిక సహాయం



**మంచిర్యాల, 12,జూన్ (ప్రజాజ్యోతి) :** అమెరికాలో ప్రమాదవశాత్తు మెట్రో స్టేషన్ మెట్లపై నుంచి పడిపోవడంతో తీవ్రంగా గాయపడిన లగిశెట్టి శ్రీనివాస్ కుమార్తె చికిత్స కోసం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని ఎఫ్ అండ్ ఏ (ఫైనాన్స్ అండ్ అకౌంట్స్) విభాగం సిబ్బంది మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన లగిశెట్టి శ్రీనివాస్ ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, ఆయన కుమార్తె అమెరికాలో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైంది. ప్రస్తుతం ఆమెకు అక్కడ అత్యవసర వైద్య చికిత్స కొనసాగుతుండగా, చికిత్సకు భారీ మొత్తంలో ఖర్చు అవుతోంది. కుటుంబ సభ్యులు అమెరికాకు వెళ్లేందుకు సైతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సహాయం కోసం విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని ఎఫ్ అండ్ ఏ విభాగం సిబ్బంది, పి. సుమలత, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆధ్వర్యంలో వెంటనే స్పందించి రూ.57,000 లను సేకరించి బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి భారతదేశానికి రావాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇంకా సహాయం చేయదలచిన దాతలు లగిశెట్టి శ్రీనివాస్ (సెల్: 98857 72827) ను సంప్రదించి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఎఫ్ అండ్ ఏ విభాగం సిబ్బంది చూపిన మానవతా స్పందనపై పలువురు అభినందనలు తెలిపారు.



# ఆదర్శ కార్యదర్శి, అభివృద్ధి దిశగా కుంటాల గ్రామం

### - గ్రామ కార్యదర్శి రాజాబాపు - ప్లాస్టిక్ వాడకం తగ్గిదం పర్యావరణన్ని కాపడుదాం
### - పరిశుభ్రత పాటిద్దాం ఆరోగ్యంగ జీవిద్దాం సర్పంచ్ కుంటాల



డ్రై వెస్ట్ విక్రహిస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజాబాపు



గ్రామభివృద్దే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తం సర్పంచ్ జక్కుల గజేందర్

**కుంటాల జూన్ 12 (ప్రజాజ్యోతి) :** గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పంచాయతీ కార్యదర్శి రాజబాపు అన్నారు, కుంటాల గ్రామంలో రోజు పారిశుధ్య కార్మికులు దుకాణ దరుల, నుండి వసతి గృహల నుండి సేకరించె ఇనుము, ప్లాస్టిక్, పేపర్ డ్రై వెస్ట్ సామాగ్రిని విక్రహించగ వచ్చిన అందయన్ని గ్రామ అభివృద్ధి ప్లాస్టిక్ నిర్మూలన కొరకు స్టిల్ ప్లేట్లు, స్టిల్ గ్లాసులు కొనుగోలు చేసి. గ్రామ పంచాయతీ కార్యలాయంలో స్టిల్ బ్యాంక్ ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు గత నాలుగు సంవత్సరలుగ కుంటాల గ్రామానికి పరిశుభ్రత, పచ్చధనం, పల్లె ప్రకృతి సుందరంగా మార్చేశారు.

**మన గ్రామం. మన బాధ్యత.. :** చెత్తను కళీ ప్రదేశలలో వేయకుండా గ్రామ పంచాయతి పంపిణీ చేసిన డస్ట్ బీన్ లో ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, పేపర్స్ కవర్స్, కూరగాయలు మరియు పండ్ల వ్యర్థలను అందులోనే వేయాలని, మన గ్రామాన్ని మనమే పరిశుభ్రంగ ఉంచలని తద్వార వర్ష కాలంలో వ్యాధులు వ్యాపించకుండ ప్రతి కుటుంబం ఆరోగ్యంగ ఉంటుందని పరిశుభ్రత పాటించాలని ఆయన పేర్కొన్నారు. కుంటాల గ్రామ సర్పంచ్ జక్కుల గజేంధర్ వర్ష కాలంలో ప్రజాలకు ఇబ్బందులు తలేత్తకుండా డ్రైనేజ్ వ్యవస్థ మొత్తం వర్షపు నీరు ఆగకుండ పై కప్పులు నిర్మించి సమస్యను పరిష్కరిచారు.

గ్రామంలో మరిన్ని సిసి రోడ్లు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభంస్థామని ఆయన అన్నారు, విధి. దీపాలు. డ్రైనేజ్ బ్లీచింగ్ వంటి పనులు పూర్తి ఐనట్టు పేర్కొన్నారు.

# మొక్కలు పెంచడం మీ బాధ్యత

### - పిల్లల భవిష్యత్తు మా బాధ్యత
### - జామినిలో జయ శంకర్ బడిబాట

**ఆదిలాబాద్, జూన్ 12, (ప్రజా జ్యోతి) :** ప్రతీ ఒక్కరూ మొక్క లు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీ సుకోవాలని, వారి పిల్లలను బావి బారత పౌరులు గా తీ ర్చిదిద్దే బాధ్యత తాము తీసు కుంటామని ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. శుక్రవారం ఆ దిలాబాద్ జిల్లా సాత్నాలమం డలంలోని జామిని ప్రాథ మికో న్నత పాఠశాలలో బడిఈడు పిల్లలను బడికి పంపాలని త ల్లిదండ్రులకు మొక్కలు ఇస్తూ మొక్కలు పెంచడం మీ బాధ్య త, బడి పిల్లల భవిష్యత్తుమా బాధ్యత అంటూ మొక్కలు పంపిణి చేశారు. ప్రభుత్వ పా ఠశాలల గొప్పతనం, నాణ్య మైన విద్య, విద్యార్థులకు అం దిస్తున్న ఉచిత సౌకర్యాలపై అవగాహన కల్పించేందుకు జామినిలో "జయశంకర్ బడి బాట" కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయులు, గ్రామ స్తులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపా ధ్యాయురాలు సముద్రాల జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల ప్రగతి కి మెట్లుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో అర్హత కలిగిన ఉపాధ్యా యుల ద్వారా నాణ్యమైన వి ద్యతో పాటు ఉచితంగా పా ఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రెం డు జతల యూని ఫారాలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. జామిని ప్రాథమికోన్నత పాఠశాల ప్రైవేట్ పాఠ శాలలకు ధీటుగా అన్ని వస తులు కల్పిస్తున్నామని, వి ద్యార్థులకు బెల్ట్ లు, షూస్, వైట్ యూనిఫామ్,పాఠశాల యూనిఫామ్ వంటి అదనపు సౌకర్యాలు కూడా అందిస్తు న్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో గ్రా మస్తుల పాత్ర ఎంతో ముఖ్య మని, ప్రతి తల్లిదండ్రి తమ పి ల్లలను ప్రభుత్వ బడిలో చే ర్పించాలని కోరారు.ప్రస్తుతం జామిని పాఠశాలకు చుట్టు ప క్కల గ్రామాలైన జునపాని, దత్త గూడ, మారు గూడ తది తర ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు రావడం శుభ పరి ణామమని ఆమె పేర్కొన్నారు.



"మా పాఠశాలకు వచ్చి సౌకర్యాలు పరిశీలించండి, విద్యార్థుల ప్రతిభను గమనిం చండి, విద్యా నాణ్యతను తె లుసుకోండి. గతం తో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన మార్పును చూసి మీ పిల్లలను తప్పకుండా ప్రభుత్వ బడిలో చేర్పించండి" అని తల్లిదండ్రు లకు విజ్ఞప్తి చేశారు. అలాగే నిర్బంధ విద్యను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, క్రమశి క్షణ తో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తె లిపారు. తెలుగు తో పాటు ఆంగ్ల మాధ్యమంలో కూడా బోధన జరుగుతోందని చెప్పా రు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రతిభా రంగాల్లో విద్యా ర్థులను తీర్చిదిద్దే బాధ్యత త మదేనని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెందూర్ ఇస్తారి, జయశ్రీ, పెం టపర్తి ఊశన్న ఉపాధ్యాయు లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రు లు పాల్గొని ప్రభుత్వ పాఠశా లల అభివృద్ధికి సహకరించాలని పిలుపు నిచ్చారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయమా..? లేక అక్రమ వసూళ్ల అడ్డాగా..?

**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ జూన్ 12 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంగా ప్రజలకు సేవలు అందించాల్సిన చోట, రిజిస్ట్రేషన్ పేరుతో వేలాది రూపాయల అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కార్యాలయంలో కొందరు సిబ్బంది, మధ్యవర్తులు కుమ్మక్కై ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన అధికారిక ఫీజులు ఒకటైతే, పని జరగాలంటే అదనంగా "మామూళ్లు" చెల్లించాల్సిందేనని ప్రజలు వాపోతున్నట్లు సమాచారం. "డబ్బులు ఇస్తేనే పని వేగంగా జరుగుతుంది, లేదంటే ఫైళ్లు పక్కన పడేస్తారు" అనే ప్రచారం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సాధారణ రైతులు, పేదలు, మధ్యతరగతి కుటుంబాలు రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వస్తే వారి పరిస్థితిని ఆసరాగా చేసుకుని వేల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అవినీతిరహిత పాలన కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న వేళ, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయనే వార్తలు ప్రజల్లో అనుమానాలకు తావిస్తున్నాయి. అక్రమ వసూళ్ల వెనుక ఎవరు ఉన్నారు..? ఎవరి అండదండలతో ఈ వ్యవహారం కొనసాగుతోంది..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు వెంటనే రంగంలోకి దిగి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రజాధనాన్ని దోచుకునే వ్యవస్థకు చెక్ పెట్టాలని కోరుతున్నారు. "రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సేవలు కావాలంటే డబ్బుల మూటలు మోయాలా..? ప్రజల అవసరాలను కొందరు తమ ఆదాయ వనరుగా మార్చుకున్నారా..?" అనే ప్రశ్నలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.




## ఎంపిక జాబితా ప్రదర్శన

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు

**కుంటాల జూన్ 12 (ప్రజాజ్యోతి) :** కుంటాల పిఎంశ్రీ తెలంగాణ ఆదర్శ మోడల్ స్కూల్ 2026 విద్యా సంవత్సరనికి ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఎంపిక జాబితాను పాఠశాల ఇంటర్ మొదటి సంవత్సరం సెకండ్ లిస్ట్ లో ప్రదర్శించినట్టు,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు ప్రకటనలో తెలిపారు, సిటు సాధించిన విద్యార్తులు జూన్ 17 తారీకు వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు, సంబంధిత పత్రాలు, (బోనఫైడ్, క్యాస్ట్ సటిఫికెట్, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, ఒరిజినల్ పత్రలు జత పరిచి పాఠశాలలో సమర్పించి జూన్ 17 వరకు అడ్మిషన్ పొందాలని, లేదంటే అడ్మిషన్ పొందని అభ్యర్థుల సిటు వేరే వాళ్లకు కేటాయించనున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు పేర్కొన్నారు.

## జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్



**సోనాల, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా నేడు సోనాల మండల కేంద్రంలో మొక్కలు నాటి పర్యావరణం పైన తనకున్న ప్రేమను తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ పర్యావరణాన్ని రక్షించాలన్న ఉద్దేశంతో హరితహారం పథకాన్ని తీసుకొచ్చి తెలంగాణను సస్యశ్యామలంగా మార్చారని, అదే స్ఫూర్తితో ఈరోజు తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటనని, యువత కూడా వారి పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని పిలుపు నిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, సోనాల గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు చిన్నయ్య, ఉప సర్పంచ్ శ్రీకాంత్ వార్డు సభ్యులు తుల హరీష్, యువ నాయకులు అభిలాష్, సుగుణాకర్, బత్తుల రమేష్, శేంకర్, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్తులు క్రమశిక్షణతో విజయలు పొందాలి

### - తహసీల్దార్ ఆదే కామల్ సింగ్
### - ఎంపీడిఓ అల్లాడి వనజ - ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు



**కుంటాల జూన్ 12 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ కళాశాలా విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించడం గర్వకారణ మని కుంటాల తహసీల్దార్ ఆదే కమల్ సింగ్ అన్నారు, ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితలలో రాష్ట్ర స్థాయిలో రణించిన పీఎం శ్రీ. తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినిలను కుంటాల తహసీల్దార్. ఆదే కమల్ సింగ్, ఎంపీడిఓ అల్లాడి వనజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజాబాపు, సర్పంచ్ జక్కుల గజేందర్ ఘనంగా సన్మానించారు, ఈ సందర్బంగా మాట్లాడుతు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థినిలు పూర్తి స్థాయిలో ర్యాంకులు సాధించడం గొప్ప విషయమన్నారు, విద్యార్తులు క్రమశిక్షణ. పట్టుదలతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్తుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అభినందించారు. ప్రిన్సిపాల్ ఎత్రాజ్ రాజు ఉపాధ్యాయులు విద్యార్తులకు మరిన్ని విజయలు సాధించి ముందుకు సాగాలని సూచించారు.

# నేడు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ

### - ఉపముఖ్యమంత్రి భట్టి పర్యటనపై జిల్లావ్యాప్తంగా భారీ ఆశలు - సింగరేణి కార్మికులు, బొగ్గు పెన్షనర్లకు వరాల జల్లు కురిపిస్తారా..?
### - మంచిర్యాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ప్రకటిస్తారా..?

**మంచిర్యాల, 12, జూన్ (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు (శనివారం) మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఆశలు నెలకొన్నాయి. సింగరేణి కార్మికులు, బొగ్గు పెన్షనర్లు, నిరుద్యోగ యువత, ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు అందరి చూపు నేటి పర్యటనపైనే నిలిచింది. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపే నాయకుడిగా, కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేసే నాయకుడిగా పేరుగాంచిన భట్టి విక్రమార్క ఈ పర్యటనలో కీలక ప్రకటనలు చేస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది. పర్యటనలో భాగంగా జిల్లాలోని శ్రీరాంపూర్ ఏరియాలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన సుమారు 400 మంది డిపెండెంట్లకు నియామక పత్రాలు పంపిణీ చేయనున్నారు. అనంతరం శ్రీరాంపూర్, ఇందారం ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులను సందర్శించి పరిస్థితులను సమీక్షించనున్నారు. జిల్లాలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నారు. అలాగే మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల శ్రీ పద్మనాయక కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

**సింగరేణి కార్మికుల ఆశలన్నీ భట్టిపైనే......!**

సింగరేణి కార్మికులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పెర్క్‌పై ఆదాయపు పన్ను రద్దు, 2025–26 ఆర్థిక సంవత్సరానికి లాభాల వాటా చెల్లింపు, మారుపేర్ల సమస్యల పరిష్కారం, రెగ్యులర్ మెడికల్ బోర్డుల నిర్వహణ, సొంతింటి పథకం అమలు, గృహ నిర్మాణానికి రూ.25 లక్షల వడ్డీ లేని రుణం, విజిలెన్స్ మరియు కోర్టు కేసుల పరిష్కారం, అలవెన్సులపై చెల్లించిన ఆదాయపు పన్ను తిరిగి చెల్లింపులు, నూతన గనుల ఏర్పాటు వంటి 15 ప్రధాన డిమాండ్లపై ఉప ముఖ్యమంత్రి సానుకూల ప్రకటనలు చేయాలని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి సంస్థ లాభాల వెనుక కార్మికుల చెమట, శ్రమ, త్యాగం ఉందని, అందువల్ల లాభాల వాటాలో న్యాయమైన భాగస్వామ్యం కల్పించాలని కార్మిక వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**ముఖ్యంగా బొగ్గు పెన్షనర్లకు 'భరోసా' దొరుకుతుందా..? :**




సింగరేణి సంస్థలో సుదీర్ఘకాలం సేవలందించి సంస్థ అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన వేలాది మంది విశ్రాంత ఉద్యోగులు, బొగ్గు పెన్షనర్లు ప్రస్తుతం అనేక ఆర్థిక, సామాజిక, వైద్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మెలో 42 రోజులపాటు సమ్మె చేసి, ధర్నాలు, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, రైల్ రోకోలు వంటి ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న సింగరేణి కార్మికులు రాష్ట్ర ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారు. సింగరేణి అభివృద్ధికి తమ యవ్వనాన్ని, చెమటను, శ్రమను అంకితం చేసిన ఈ కార్మికులు నేడు విశ్రాంత ఉద్యోగులు, బొగ్గు పెన్షనర్లుగా వృద్ధాప్యంలో పలు ఆర్థిక, వైద్య, సామాజిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన మాజీ ఉద్యోగులకు ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, 01.07.2016 నుంచి పెరిగిన గ్రాట్యుటీని అర్హులైన మాజీ కార్మికులకు వెంటనే చెల్లించాలని, ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని, మెడికల్ కార్డు పరిమితిని రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, కోల్ ఇండియా తరహాలో వైద్య భద్రతను రూ.25 లక్షలకు పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లకు పూర్తిస్థాయిలో వర్తింపజేయాలని, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల్లో అమలులో ఉన్న ఉచిత ప్రమాద బీమా పథకాన్ని పెన్షనర్లకు కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా ప్రతి ఏడాది సింగరేణి సంస్థకు వచ్చే లాభాల్లో తమ చెమట, నెత్తురు, కష్టం కూడా భాగమని పేర్కొంటూ కనీసం 5 నుంచి 10 శాతం వరకు లాభాల వాటా ఇవ్వాలని బొగ్గు పెన్షనర్లు కోరుతున్నారు.

**మంచిర్యాల అభివృద్ధికి భారీ నిధుల ప్రకటనపై ఎదురుచూపులు....!! :** సింగరేణి కార్మికులు, పెన్షనర్ల సమస్యలతో పాటు మంచిర్యాల జిల్లా అభివృద్ధి అంశం కూడా ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా మారింది. జిల్లాలో రహదారులు, తాగునీటి పథకాలు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యా మరియు వైద్య రంగాల అభివృద్ధి, మున్సిపల్ మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం భారీ నిధులను ఉప ముఖ్యమంత్రి ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రతిపాదించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలుపుతూ ప్రత్యేక నిధులు కేటాయిస్తే జిల్లా అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని ప్రజలు భావిస్తున్నారు. కొత్త అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, ప్రజా అవసరాల ప్రాజెక్టులకు కోట్లాది రూపాయల నిధులు ప్రకటిస్తారనే చర్చ జిల్లా వ్యాప్తంగా సాగుతోంది.

**నేటి సభలో ఏమి ప్రకటిస్తారోనన్న ఉత్కంఠ....!!! :**

ఒకవైపు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత, మరోవైపు సమస్యల పరిష్కారం కోరుతున్న సింగరేణి కార్మికులు, వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కోసం ఎదురుచూస్తున్న బొగ్గు పెన్షనర్లు, అభివృద్ధి నిధుల కోసం ఆశగా చూస్తున్న జిల్లా ప్రజలు, ఇలా అన్ని వర్గాల ఆశలు నేడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనపై నిలిచాయి. సింగరేణి కార్మికులకు, విశ్రాంత ఉద్యోగులకు, బొగ్గు పెన్షనర్లకు సంబంధించిన సంక్షేమ నిర్ణయాలు, మంచిర్యాల జిల్లా అభివృద్ధికి భారీ నిధుల ప్రకటనలు వస్తాయనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజల మనసు తెలిసిన నాయకుడిగా పేరుగాంచిన భట్టి విక్రమార్క నేటి పర్యటనలో ఎలాంటి వరాలు ప్రకటిస్తారోననే ఉత్కంఠ జిల్లావ్యాప్తంగా నెలకొంది.

## విద్యాసంస్థల వద్ద మాదకద్రవ్యాలపై పోలీసుల ప్రత్యేక నిఘా

- గుట్కా, పొగాకు విక్రయాలపై జిల్లావ్యాప్తంగా తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, జూన్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాసంస్థల పరిసరాల్లో మాదకద్రవ్యాలు, గుట్కా, పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థల సమీపంలోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, వ్యాపార సంస్థలను పోలీసులు పరిశీలించారు. మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి,



విద్యార్థులకు గుట్కా, పొగాకు ఉత్పత్తులు, ఈ-సిగరెట్లు లేదా ఇతర మాదకద్రవ్యాలను విక్రయించరాదని దుకాణదారులను హెచ్చరించారు. అలాగే జిల్లాలోని ఇతర పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టి, అధ్యాపకులు, సిబ్బంది, దుకాణదారులు మరియు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యాసంస్థల సమీపంలో ఎవరైనా మాదకద్రవ్యాలు, గుట్కా లేదా ఇతర హానికర పదార్థాలను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. విద్యార్థులను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "విద్యార్థుల భవిష్యత్తును కాపాడుకుందాం… మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచుదాం… ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అందరం కలిసి పనిచేద్దాం" అని పోలీసులు పిలుపునిచ్చారు.

## మేయర్ మమతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ మేయర్ గుమ్మల మమత జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మేయర్ మమత ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తూ నగర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. నగర ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆమె సేవా స్ఫూర్తితో



ప్రజలకు మరింత చేరువై, మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మేయర్‌కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ తదితరులు పాల్గొని మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
"బాల కార్మిక రహిత సమాజం – మనందరి కల"
ప్రభుత్వ చట్టాల గురించి తెలుసుకోవాలి.

## ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సమక్షంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం.

నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి) నేడు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నారాయణ పేటలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కాలేజీ లో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ శ్రీ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా తదితర వాటిపై





అవగాహన కల్పించారు. బాలలను పనిలో పెట్టుకోవడం బాల్య వివాహాలను చేయడం నేరమన్నారు.. బాల కార్మిక వ్యవస్థను నిర్మిలించేందుకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని అన్నారు. తమ పిల్లలను పనికి పంపించి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. మన చుట్టుపక్కల ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే, వెంటనే చైల్డ్ లైన్ (1098) లేదా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోక్సో 2012 , ఇది 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించడానికి ఉద్దేశించబడింది అని అవగాహన కల్పించారు. ఈనాటి యువతరం రేపటి దేశ భవిష్యత్తు. కానీ దురదృష్టవశాత్తు కొన్ని దురలవాట్లు మన యువతను దారి మళ్లిస్తున్నాయి. వాటిలో మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత తీవ్రమైనది, ప్రమాదకరమైనది. యువత మత్తుకు దూరంగా ఉండి జీవితంలో ఒక లక్ష్యం ఏర్పరచుకొని దానికి కోసం కృషి చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్ మాట్లాడుతూ న్యాయ సలహాల కోసము జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 మీద అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాలేజీ ప్రిన్సిపాల్ శేషమ్మ, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనుల అభివృద్ధికి శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి అంశాలపై ప్రత్యేక దృష్టి
- ఐటీడీఏ మన్ననూరులో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సమీక్ష

నాగర్ కర్నూల్ జోన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఐటీడీఏ మన్ననూరు ప్రాజెక్టు పెంటర్లలోని పిల్లలందరూ తప్పనిసరిగా పాఠశాలలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, వసతి గృహాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు, డ్రాప్‌అవుట్‌ల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెంచు విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ సమీక్షలో గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుతున్న తీరును పరిశీ అవకాశాలు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, ఐటీడీఏ, ఇతర సంస్థల సహకారంతో చెంచు యువతకు ఉపాధి కల్పనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. చెంచు పెంటల్లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన చోట్ల సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు కుటుంబాలకు ఉపాధి, జీవనోపాధి అవకాశాల పెంపు ఏర్పాటు చేసి, ఆధార్, రేషన్ కార్డు, ప్రభుత్వ ధ్రువపత్రాలు తదితర సేవలు సకాలంలో అందేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గిరిజ నులకు సేవలందించడంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సమన్వయంతో పనిచేయాలని, ప్రతి చెంచు కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.అదేవిధంగా చెంచు పెంటర్లలో అమలవు తున్న సంక్షేమ పథకాలు, గృహనిర్మాణం, అభివృద్ధి





పరిధిలో అమలవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ వివిధ శాఖల అధికారులతో శుక్రవారం మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయంలో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చెంచు గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న కలెక్టర్, చెంచు పెంటర్లలో అమల వుతున్న కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ..చెంచు గిరిజనులు, అత్యంత వెనుకబ డిన గిరిజన వర్గాలవారి అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని, చెంచు కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, తాగునీరు, పోషకాహారం, వనరులు, విద్యుత్, ఉపాధి అవకాశాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.విద్యాశాఖ పనితీరును సమీక్షిస్తూ చెంచు లించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవస రమైన వైద్య సేవలు, టీకాలు, పోషకాహార కార్యక్రమాలు క్రమం తప్పకుండా అందేలా చూడాలని, ప్రతి చెంచు పెంటకు ఆరోగ్య సిబ్బంది క్రమం తప్పకుండా వెళ్లి వైద్య సేవలు అందించడంతో పాటు సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, చెంచు పెంటర్లలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. పనిచేయని బోర్లు, పైపులైన్లు, నీటి సరఫరా వ్యవస్థలను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు నిరంతర నీటి సరఫరా కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చెంచు యువత ఉపాధి అవకాశాల పెంపుపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమా లను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, స్వయం ఉపాధి కోసం లైవ్లీహుడ్ (Livelihood) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యాల విస్తరణలో భాగంగా ఇందిరా సౌర గిరిజల విద్యుత్ పథకం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందరికీ చేరేలా ఆధార్ నమోదు, ఆధార్ అప్‌డేట్, ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం, ఆధార్ ఆధారిత సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రేషన్ కార్డుల సమస్యలు, ఆధార్ సంబంధిత ఇబ్బందులు, ఇతర ప్రభుత్వ సేవలకు సంబంధించిన అంశాల పరిష్కారం కోసం ప్రత్యేక సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న చెంచు పెంటలను గుర్తించి అక్కడ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నెట్‌వర్క్ సౌకర్యం లేని ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు తాత్కాలిక (టెంపరరీ) సేవా కేంద్రాలను పనులు ,విద్యుత్, పోషకాహార కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవలు, జీవనోపాధి పథకాల పురోగతిని కూడా సమీక్షించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం చివరి వ్యక్తి వరకు చేరినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని పేర్కొన్న కలెక్టర్, శాఖల మధ్య సమన్వయం పెంచుకొని చెంచు గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, ఇంచార్జ్ డిటిడబ్ల్యుఓ ఉమాపతి, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, మిషన్ భగీరథ ఈఈ హేమలత ఐటీడీఏ ప్రాజెక్టు మేనేజర్ జాఫర్ హుస్సేన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలను బడిలో చేర్చండి

-మంతన్ గోడ్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ రాజేందర్ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 12 (ప్రజా జ్యోతి): తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపాలంటేనే విసుకు చెందే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు బడులకు దీటుగా ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువును





అందించాలని సర్పంచ్ రాజేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన–ప్రగతిప్రణాళిక 99 రోజుల కార్యాచర ణలో భాగంగా గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంతన్ గోడ్ గ్రామంలో బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని ఇంటింటికి తిరుగుతూ ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి, ప్రైవేట్ బడులకు వెళ్తున్న విద్యార్థులను సర్కారు బడుల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ బడులపై ప్రజలకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు విద్య అవశ్యకతను వివరిస్తూ, ప్రభుత్వం కల్పించిన సదుపాయా లను, సౌకర్యాల గురించి తెలియజేస్తూ ప్రైవేటు బడుల మాయలో పడి అప్పుల పాలు కావొద్దని, బడుల అభివృద్ధికి అవసరాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఈ సంవత్సరం మన గ్రామంలో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సొంత డబ్బులతో ఇంగ్లీష్ మీడియంను ప్రారంభం చేస్తున్నట్లు సర్పంచ్ రాజేంద్ర గౌడ్ ప్రజలకు తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రైవేటు పాఠశాలలు అంటేనే విసుకు చెందేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను అందించా లన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాల లకు దీటుగా ఇంగ్లీష్ బోధన అందించడమే లక్ష్యంగా తాను ఇంగ్లీష్ మీడియం కోసం విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్ గౌడ్,గ్రామ యువత మరియు వార్డు మెంబర్లతో పాటు ప్రాథమిక,ఉన్నత పాఠశాల ఏ ఏ పి సి చైర్మెన్లు సుజాత,స్వప్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పరమేశ్వరి, మమత,మంజుల,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునంద,లక్ష్మి నరసింహా చారి,శ్రీనివాస రావు, సూర్యచంద్ర,అశోక్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపుకై ప్రత్యేక ఆర్డినెన్స్ తేవాలి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 12 (ప్రజా జ్యోతి): ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు నిబంధనలకు అనుగుణంగా 2025 1,సెప్టెంబర్ లో సుప్రీం కోర్ట్ తీర్పు వెలువడడంతో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయు లకు టెట్ నుండి మినాయింపు కల్పించాలని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహా, రవీందర్ డిమాండ్ చేశారు. నిబంధనల ఆధారంగా సుప్రీం కోర్ట్ 2028 ఆగష్టు 31 లోపు ఇన్ సర్వీస్ టీచర్స్ కు చివరి అవకాశంగా తీర్పు ఇచ్చినది. దీన్ని ప్రకారం టెట్ అర్హత సాధించని యెడల ఉద్యోగం నుండి తొలగించే ప్రమాదం ఉందని వాపోయారు. తెలంగాణలో 30000 మంది ఉపాధ్యాయులకు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉంది. ఇటీవల ప్రత్యేకంగా 2సార్లు టెట్ నిర్వహణ చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం కాస్త ఊరట మాత్రమే. విద్యా హక్కు చట్టం అమలు ద్వారా టెట్ అంశం ప్రస్తావన జరిగింది. ఏప్రిల్ 1,2010 పూర్వం న్యాయ బద్దంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదు స్పష్టంగా పేర్కొనడం జరిగింది .తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ లో టెట్ అర్హత ఆధారంగానే నియామకాలు జరుగుతు న్నాయి. గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారు.టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది. భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధన కు



సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఉంది. అలాంటప్పుడు ప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉంది. పైగా ఎన్సీఈఆర్టీ, ఎస్ సి ఈ ఆర్ టి, ఆధ్వర్యంలో దీక్ష నిష్ఠ,లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు. తద్వారా సమకాలిన పరిస్థితు లకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుం టున్నారు. ఇది అసంబద్ధ నిర్ణయంగా తపస్ అనేక మార్లు ప్రభుత్వాలకు నివేదించింది . కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినేన్స్ తెచ్చి ఏప్రిల్ 1,2010 కన్న ముందు వేసిన నోటిఫికే షన్ ద్వారా నియమాలు అయినా ఇన సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపును కోరుకుంటున్నామన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూన్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో లక్కీ డిప్ విధానంలో ఎంపిక చేశారు.ఈ కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన విద్యార్థులకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవకాశం కల్పిస్తోందని,ఎంపి కైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.నాన్–రెసిడెన్షియల్ మొదటి తరగతి ప్రవేశాల కోసం మొత్తం 57 సీట్లు అందుబాటులో ఉండగా,265 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్–1,గ్రూప్–2,గ్రూప్–3లకు సంబంధించిన మహిళా రిజర్వేషన్,జనరల్ vకోటా నిబంధనల ప్రకారం లక్కీ డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు.అలాగే రెసిడెన్షియల్ ఐదో తరగతి ప్రవేశాల కోసం 59 సీట్లు ఉండగా,310 మంది



విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు.అర్హులైన అభ్యర్థులలో నుంచి లక్కీ డిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు.వివిధ గ్రూపులకు సంబంధించిన వెయిటింగ్ లిస్టు కోసం కూడా కొంతమంది విద్యార్థులను ఎంపిక చేశారు.ఎంపి కైన విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సుశిత,ఏఎస్సీడబ్ల్యూఓ నాగరాజు,సెక్టోరియల్ అధికారి కర్రెప్ప,బీచుపల్లి గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ రామాంజనే యులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారుల అభివృద్ధితోనే సమగ్ర ప్రగతి సాధ్యం : ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

- వెంకటమ్మకుంట తాండాలో రూ.64 లక్షల బీటీ రోడ్డుకు శంకుస్థాపన

మహబూబ్‌నగర్, జూన్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని వెంకటమ్మకుంట తాండాలో టంకర రోడ్ నుంచి కొత్త తాండా వరకు రూ.64 లక్షల టి.డబ్ల్యూ.డి నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేసే రహదారులు



అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని అన్నారు. రహదారుల అభివృద్ధి ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు గ్రామీణ ప్రజలకు మరింత చేరువవుతాయని తెలిపారు. ప్రతి తాండాకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న ఆయన, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారు విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగుతు న్నారని చెప్పారు. మహిళల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంఘాల ద్వారా సూపర్ మార్కెట్లు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతున్నాయని తెలిపారు. అలాగే తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం అందిస్తున్నామని, దీని ద్వారా కుటుంబాలకు భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, గ్రామ సర్పంచ్ బొట్టు వెంకట్ నాయక్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, సీనియర్ నాయకుడు టంకర కృష్ణయ్య యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు ఇస్నాతి సుధాకర్, శీను నాయక్, లింగం నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు బొక్కి రాములు, విజయ్ నాయక్, వెంకటయ్య, గోవింద్ యాదవ్, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ మంజూరు:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల జూన్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): 2026–28 కి సంబంధించిన జర్నలిస్టుల అక్రెడిటేషన్ అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మీడియా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు కార్డుల మంజూరు పై చర్చించారు.అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకి అక్రిడిటే షన్స్ మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ అరీఫుద్దీన్,ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్,మీడియా కమిటీ సభ్యులు అక్బర్ బాషా,పెద్ద ఇస్మాయిల్,రవీందర్ రెడ్డి,నల్లన్న,వెంకటేష్,సిరాజ్,భీమ రాయుడు,జాన్, శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందన బహిరంగ వేలం పాట



**బచ్చన్నపేట జూన్ 12 ప్రజా జ్యోతి :** బచ్చన్నపేట మండలంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం నందు" బహిరంగ వేలం పాట నిర్వహించగా కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు రూ.195000 రూపాయలకు. కే కరుణాకర్ భువనగిరి వాస్తవ్యులు దక్కించుకోవడం జరిగినది గత సంవత్సరం కంటే 25000రూ. ఎక్కువ రావడం జరిగింది. లడ్డుపులిహోర హక్కు రూ.315000. సిద్ధిరాం మఠం, ఉమాపతి వీరన్నపేట వాస్తవ్యులు దక్కించుకోవడం జరిగినది గత సంవత్సరం కంటే 20000 రూ ఎక్కువ రావడం జరిగింది ఇంకా కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి, తలనీలాలు, ఈ రెండు వేలం పాటలలో ఎవరు ముందుకు రానందున వాయిదా వేయడం జరిగిందని దేవాలయ కార్య నిర్వహణ అధికారి సి.వంశీ తెలిపారు. ఈ వేలంపాట కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు,ఓం నమశ్శివాయ, లక్ష్మి కాంత్,మరియు అర్చకులు దేవాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం కమిటీ ఎన్నిక



**వెంకటాపూర్ జూన్ 12(ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో మండలం ఉపసర్పంచ్‌ల సమావేశం ములుగు జిల్లా అధ్యక్షుడు అంకం సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో మండల ఉప సర్పంచ్‌ల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన కమిటీ సభ్యులు:మండల అధ్యక్షుడిగా అన్నబోయిన రాజు (వెంకటాపూర్)ఉపాధ్యక్షుడిగా మోరె లింగస్వామి(నల్లగుంట), ప్రధానకార్యదర్శిగా పాద్య రాజు (మల్లయ్యపల్లి)ప్రచారకార్యదర్శిగా జొన్నల రమ్య రమేష్(లక్ష్మీపురం) అధికార ప్రతినిధిగా తవిటి లావణ్య కుమారస్వామి(రాజేశ్వర్ రావుపల్లి)కార్యవర్గ సభ్యులుగా జంబుల రాజమణి (బూర్గుపేట), పులి నర్సయ్య(ఎల్లారెడ్డిపల్లి), కొండం తిరుపతి (లక్ష్మీదేవిపేట), ఈ ఎన్నికల కార్యక్రమానికి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు చింతం ప్రకాష్ రావు,జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రాజు కుమార్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు.ఉపసర్పంచుల హక్కులు,సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధికోసం సమిష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.నూతన కమిటి గ్రామ ప్రజల సంక్షేమం స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.

## ఈకేవైసీకి గడువు ఈనెల 30

**చిట్యాల(ప్రజా జ్యోతి) జూన్ 12 :** గ్యాస్ వినియోగదారులందరూ జూన్ 30 లోపు ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ వినియోగదారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జూన్ 30 లోపు బయోమెట్రిక్ ఆధార్ ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కేవైసీ ప్రక్రియను గ్యాస్ కంపెనీకి సంబంధించిన యాప్స్ ద్వారా లేదా డెలివరీ సిబ్బందితో సమీప కార్యాలయం నందు ప్రక్రియను పూరించాలన్నారు తద్వారా కేంద్ర రాష్ట్ర సబ్సిడీ లను పొందుతారని అన్నారు.

## ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం



**చిట్యాల(ప్రజాజ్యోతి) జూన్ 12 :** స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని విసికె రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆరోపించారు. విలేకరుల సమావేశంలో అనిల్ మాటాడుతూ వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగుల పట్ల ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలలో భాగంగా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ పేద ప్రజలకు అందించాల్సిన వైద్యం పట్ల ప్రభుత్వాసుపత్రి వైద్యులు తీరు మార్చుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మహమ్మద్ లాలు పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన రాపాక ప్రశాంత్



**రాయపర్తి జూన్ 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ లాలు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన గ్రామ సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారి తనయుడు రాపాక ప్రశాంత్ వారి వెంట గ్రామ ప్రజలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారూ.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ జక్కా అశోక్



**చెన్నారావుపేట జూన్ 12(ప్రజా జ్యోతి) :** మండలంలోని జల్లి గ్రామానికి చెందిన అంబాల క్రాంతి-మమత దంపతుల కుమార్తె శారీ ఫంక్షన్ శుభకార్యానికి బిఆర్ఎస్ పార్టీ చెన్నారావుపేట మండల ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపీపీ జక్కా అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు.?ఈ కార్యక్రమంలో జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్, ఉపసర్పంచ్ మెరుగు బాబు, సొసైటీ డైరెక్టర్ బషీర్, నాయకులు నూనె భాస్కర్, జంపయ్య, దొంతరబోయిన కొమ్మలు, వార్డు మెంబర్లు రఘు, అంబాల బిక్షపతి, గంధం భాస్కర్, ఎండి నిజాం, నీలం రమేష్, కొర్ర మోహన్, రవీందర్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల బ్యాంక్‌కు బ్రాంచ్ అడ్వైజర్‌గా గందె వెంకటేశ్వర్లు





**పరకాల, జూన్ 12, (ప్రజా జ్యోతి) :** వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పరకాల శాఖకు బ్రాంచ్ అడ్వైజర్‌గా పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త గందె వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ నెల 8న జరిగిన బ్యాంక్ డైరెక్టర్ల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.సత్యనారాయణరావు జూన్ 10న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. పరకాల శాఖలో నిర్వహించిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె.శ్రీనివాసరావు వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి నియామక పత్రాన్ని అందజేశారు. సమాజంలో ఉన్న విస్తృత పరిచయాలు, బ్యాంకింగ్ రంగంపై అవగాహన బ్యాంకు అభివృద్ధికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నాలుగు పర్యాయాలు, వైశ్య సంఘం కోశాధికారిగా, ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు సేవలందించారు. బ్రాంచ్ అడ్వైజర్‌గా కస్టమర్ సేవల మెరుగుదల, బ్యాంకింగ్ సేవల విస్తరణ, రైతులు, వ్యాపారులు, మహిళా సంఘాలతో సంబంధాల బలోపేతం, శాఖ కార్యకలాపాలపై మార్గదర్శకత్వం వంటి బాధ్యతలు నిర్వహించనున్నారు. ఆయన అనుభవం పరకాల శాఖ అభివృద్ధికి, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని బ్యాంకు యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అధికారం ముసుగులో మట్టి దందా

### మట్టి మాఫియా దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్టీ



**నర్సంపేట జూన్ 12 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ అధికారులపై కాంగ్రెస్ పార్టీ నాయకుల మట్టి మాఫియా మోరం మాఫియా దాడిని బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది.ఎమ్మెల్యే మాధవరెడ్డి కనసన్నలోనే మట్టి మాఫియా నడుస్తుంది.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల నుండి అక్రమంగా అనుమతులను పొంది మట్టి దందానిర్వహిస్తున్నారు. నర్సంపేటలో ఎన్ని చోట్ల మట్టికి అధికారులు అనుమతులు ఇచ్చారు ఎంత మట్టిని తరలించారు ఎమ్మెల్యే ప్రజలకు చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ముసుగులో మట్టి దందానిర్వహిస్తున్నారు. అనుమతులు ఇచ్చిన అధికారుల పైన ఎంక్వైరీ చెయ్యాలి మట్టి దందాతో రాష్ట్ర ప్రభుత్వం నష్టపోతుంది నిబంధనలు పాటించాలని అడిగిన అధికారుల పైన ఈ రకంగా విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారూపై అధికారులు మాటను విని కింది స్థాయి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారూ దాడిని కాంగ్రెస్ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఖండించకపోవడం హేమమైన చర్య. నియోజకవర్గంలో ఎంత మందికి ఏ ప్రాతిపాదికన అనుమతులు ఇచ్చారూ చెప్పాలి. కింది స్థాయి సిబ్బందిపై దాడులకు మీ నాయకులను పురమహిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ప్రోత్సాహంతో అక్రమ మట్టి తవ్వకాలు పెరుగుతున్నాయని, నిబంధనలు అమలు చేయడానికి ప్రయత్నిస్తున్న అధికారులపై దాడులు చేయడం సిగ్గు మాలిన చర్య నర్సంపేటలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా గాడి తప్పింది.ఎమ్మెల్యే బెదిరింపులతో పోలీస్,రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు మట్టి మాఫియాకు సహకరిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అధికారులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి స్థానిక కాంగ్రెస్ నాయకుని పేరు మీద అనుమతులు ఇచ్చిన అధికారులు కేసులు ఎవరి పైన పెట్టారో చెప్పాలి. ఎన్ని క్యూబిక్ మీటర్‌లకు అనుమతులు ఇచ్చారు,ఎంత తరలించారు.అధికారులు విచారణ చేసి వెంటనే చర్యలు చేపట్టాలి.రంగయ్య చెరువు ఫారెస్ట్ అధికారుల ఆధీనంలో ఉంటే ఇరిగేషన్ అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారు.ఫారెస్ట్ అధికారులు రెవిన్యూ అధికారులు పై పిర్యాదులు చేస్తారు.ఈ నియోజకవర్గంలో పాలన ఎలా ఉందో దీనికి ఇదే నిదర్శనశీ.అవినీతి దందాలకు లైసెన్సు ఇస్తున్నారు,మట్టి కాంగ్రెస్ వాళ్ళ అయ్యాదా.నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే 10 కే ఏం వస్తుంది.300 క్యూబిక్ మీటర్ అనుమతులు తీసుకున్నారు..10 కేఏంలకు ఎన్ని క్యూబిక్ మీటర్ మట్టి అవసరం అవగాహన ఉందా.తప్పుడు అనుమతులతో ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతున్నారు. 5 షెడ్యూల్ లోని ఏజెన్సీ గ్రామలైనా రాజుపేటలో కెనాల్ మట్టినీ మింగేశారు. మట్టి దందాలో అన్ని శాఖల అధికారులకు వాటా ఉంది. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వంలో మీరు చేసిన పనికి ప్రతి చర్య ఉంటుంది జాగ్రత్త మట్టి టిప్పర్ లకు పోలీస్ ఎస్కార్ట్ పెడుతున్నారు రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది తప్పు చేసిన వారు ఎవరైనా వదిలిపెట్టేది లేదు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్,పట్టణ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ, రాష్ట్ర ఖనజాభివృద్ధి సంస్థ డైరెక్టర్, కౌన్సిలర్లు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ ప్రధాన కార్యదర్శి,పట్టణ మహిళా కార్యదర్శి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చిత్రపటానికి పాలాభిషేకం

- 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ వివాదానికి తెరదించిన జిల్లా కలెక్టర్
- అక్రమ మ్యుటేషన్లు రద్దు చేయాలంటూ ఉత్తర్వులు జారీ
- హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ చిత్రపటానికి పాలభిషేకం, చెట్టుకు కలెక్టర్ పేరు నామకరణం..



**బచ్చన్నపేట జూన్ 12 ప్రజా జ్యోతి :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడి భూమి విషయంలో గత కొంతకాలంగా జరుగుతున్న గందరగోళానికి చరమగీతం పాడుతూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మోటివేషన్ రద్దు చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు ఆధ్వర్యంలో బచ్చన్నపేట నాయకులు, పలు ప్రజాసంఘాల నాయకులు జనగామ కలెక్టర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గుడి ప్రాంగణంలో ఉన్న యాప చెట్టు,రాగి చెట్టులకు కలెక్టర్ పేరు నామకరణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 1966లో గ్రామపంచాయతీకి ప్రజాప్రయోజనాల కోసం దానం చేసిన భూమిపై జరిగిన అక్రమ మ్యూటేషన్ ప్రక్రియలో వాస్తవాలపై విచారణ జరగగా భూమిని ప్రభుత్వ భూమి గ్రామపంచాయతీకి నమోదు చేయాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దుర్గమ్మ గుడి స్థలాన్ని కాపాడడానికి ఆ తల్లి వారిని కలెక్టర్ రూపంలో పంపిందని వారు అన్నారు. గుడి వద్ద గ్రామస్తులు అందరూ కలిసి కలెక్టర్ చిత్రా పటానిక పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగొని బాలకిషన్ గౌడ్, కొండి వెంకటరెడ్డి, మహమ్మద్ మసూద్, మహమ్మద్ గౌస్, బొమ్మెన ఆంజనేయులు, గిరబోయిన బాల సిద్దులు, కుమ్మరి కేశయ్య, పురాణం శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మచ్చ నరేందర్, చిలుముల సుధాకర్ రెడ్డి, కూరల వెంకటరెడ్డి, కర్రె రాజు, గుంటుపల్లి హరి, వార్డ్ మెంబర్లు, కర్రె ప్రశాంత్, కనకం విజయ్, ముద్దసాని అనిల్, కక్కర్ల భవాని, వివిధ కుల సంఘాల నాయకుల పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో బడిబాట కార్యక్రమం



**చెన్నారావుపేట జూన్ 12 (ప్రజా జ్యోతి) :** మండలంలోని పాపయ్యపేట స్థానిక నాయకపోడు కాలనీ, తండాలలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 'బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బొమ్మెర సతీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళి డబ్బులు వృథా చేసుకోవద్దని, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా పిల్లలను సర్కారు బడులకే పంపాలని కోరారు. ఉపాధ్యాయులు సమర్థవంతంగా విధులను నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలకై కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గది శుభ్రంగా ఉంచాలి.. నాణ్యత పెరగాలి

- విద్యార్థుల భోజనంపై ఎంఈఓ ప్రత్యేక నిఘా



**చెన్నారావుపేట జూన్ 12 (ప్రజా జ్యోతి) :** పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం అత్యంత నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మానుపాటి పాపమ్మ హెచ్చరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో కాంప్లెక్స్ పరిధిలోని హెచ్ఎంలు, భోజన సిబ్బందితో ఆమె అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. వంట పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సిబ్బంది తప్పనిసరిగా తలపై అప్రాన్ ధరించాలని స్పష్టం చేశారు. కూరగాయలను ఉప్పునీటితో శుభ్రం చేసిన తర్వాతే వండాలని, విద్యార్థుల ఆరోగ్య విషయంలో రాజీ పడబోమని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, రామకృష్ణ, సుధాకర్ రెడ్డి, ఎంఆర్సీ సిబ్బంది అశోక్, స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

- హెచ్ఎం కృష్ణమూర్తి



**చెన్నారావుపేట జూన్ 12 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ..విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటకు ఉపయోగించే కూరగాయలను ముందుగా ఉప్పునీటితో శుభ్రం చేయాలని సూచించారు. వడ్డించే సిబ్బంది తప్పనిసరిగా తలపై క్యాప్, అప్రాన్ ధరించి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సారీలు, యాకయ్య, వెంకన్న, రవీందర్, సతీష్, మధుబాబు, సీఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో తడిసిన ధాన్యం.. రైతుల ఆందోళన



**బచ్చన్నపేట, జూన్ 12 ప్రజా జ్యోతి :** మండల పరిధిలో కురిసిన అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సరైన రక్షణ చర్యలు లేకపోవడంతో ధాన్యం నీటిలో నానిపోవడం, గోనె సంచులు తడవడం వల్ల నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని తగిన విధంగా టార్పాలిన్లతో కప్పకపోవడం, వర్షపు నీరు నిల్వ ఉండటంతో పెద్ద ఎత్తున ధాన్యం తడిసినట్లు రైతులు తెలిపారు. ఇప్పటికే పంట సాగులో నష్టాలు ఎదుర్కొన్న రైతులకు ఈ పరిస్థితి మరింత భారంగా మారిందన్నారు. తడిసిన ధాన్యాన్ని అధికారులు వెంటనే పరిశీలించి నష్టపరిహారం అందించడంతో పాటు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నాణ్యత తగ్గితే రైతులకు ఆర్థిక నష్టం తప్పదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని స్థానిక రైతు సంఘాల నాయకులు కోరారు.

## ఉపాధి హామీ కూలీలకు అండగా బీఆర్ఎస్..

### గుర్రేవులలో చల్లటి మజ్జిగ పంపిణీ

- ఎండల వేళ కూలీల దాహార్తి తీర్చిన బీఆర్ఎస్ నాయకులు



**కన్నాయిగూడెం, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** గుర్రేవుల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి, వారికి కూలీ డబ్బులు సకాలంలో అందుతున్నాయా, పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కూలీలకు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. కూలీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మఠం వెంకటేష్, పూజారి కిషోర్, శ్రీరాముల వెంకటేశ్వర్లు, తిరుణగారి రామారావు, తొంగలి సుమన్, బొగ్గుల బక్కన్న, వాసంపెల్లి సురేష్, వాసంపెల్లి లక్ష్మణ్, గణేష్, శ్రీరాముల సందీప్, బొగ్గుల శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రావణి ఎన్నిక



**నెక్కొండ జూన్ 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు నెక్కొండ పట్టణ కేంద్రంలో వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ యాదవ్ అధ్యక్షతన ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెక్కొండ పట్టణ ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్‌ను నెక్కొండ మండల ఉపసర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వరంగల్ జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు దండా నరేష్ ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా సింగం శ్రావణి ప్రశాంత్ మాట్లాడుతూ ఉపసర్పంచుల చెక్ పవర్ రద్దు అంశంపై వివిధ మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ప్రభుత్వం ఖండించి, ఉపసర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు.

అలాగే ఉపసర్పంచులకు రూ.5000, వార్డు సభ్యులకు రూ. 3000 గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపసర్పంచుల సమస్యలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## మల్లూరు లక్ష్మీ నృసింహస్వామిని దర్శించుకున్న పింగిళి శ్రీపాల్ రెడ్డి



**మంగపేట, జూన్12 ప్రజాజ్యోతి :** మండలంలో రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ది గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారిని శుక్రవారం శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) పింగిళి శ్రీపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికి అనంతరం శ్రీపాల్ రెడ్డి పేరున అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్షేత్ర మహత్యం, స్వామి వారి విగ్రహ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు ఆశీర్వచనం చేసి, స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ



**పరకాల, జూన్ 12, (ప్రజా జ్యోతి) :** పరకాల ఏరియా ఆస్పత్రిలో శుక్రవారం ఆర్డీఓ డి.ఎస్. వెంకన్న ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల సమయపాలన, సిబ్బంది పనితీరును పరిశీలించారు. వార్డులను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడి చికిత్స, మందుల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆస్పత్రిలోని మందుల నిల్వలు, వైద్య పరికరాలు, సాంకేతిక యంత్రాల పనితీరును తనిఖీ చేశారు. రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ తనిఖీలో నాయబ్ తహసీల్దార్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విచారణ లేకుండానే తొలగింపుపై పలు అనుమానాలు

చింతపల్లి జూన్ 12(ప్రజాజ్యోతి)
ఎలాంటి నోటీసులు గాని విచారణ లేకుండా పీ.కే మల్లెపల్లి గ్రామంలో పనిచేసే విఓఏ మాధవిని తొలగించడంపై మండలంలోని పలు అనుమానాలకు దారితీస్తుంది.ఇక వివరాల్లోకి వెళ్తే చింతపల్లి మండలం పీ.కే మల్లెపల్లి గ్రామంలోని గనిపల్లి మాధవి గత ఎనిమిది ఏళ్లుగా విఓఏగా విధులు నిర్వహిస్తూ గ్రామ సంఘాల సభ్యులకు అందుబాటులో ఉండి సంగబంధాలను ఎలాంటి అవకతవకలు లేకుండా సాఫీగా నడుపుతున్నానని చేపించి.అయితే గత ఏడు నెలల క్రితం నాంపల్లి మండలం నుండి చింతపల్లి మండలానికి బదిలీపై ఇంచార్జి సీసీ నాగమ్మ వచ్చింది.అసలైన సమస్య ఇక్కడే మొదలైంది.ఇంచార్జి సీసీగా విధులు చేపట్టిన నాగమ్మపై నాంపల్లి మండలంలోని అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో పాటు కొంతమంది విఓఏల ఒక్కొక్కరి దగ్గర నుండి 18 వేల రూపాయలు వారి జీతాలు కాజేచినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.దీంతో పాటు కొన్ని గ్రామాల్లో సంగబంధం డబ్బులు సైతం కొంతమంది సభ్యుల దగ్గర నుండి రికవరీ చేసి తను వాడుకొని ఇబ్బందులు పెట్టినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.అదే అలవాటుగా చేసుకున్న సీసీ నాగమ్మ చింతపల్లికి వచ్చిన కొత్తలోనే పీ.కే మల్లెపల్లి విఓఏ మాధవిపై పిడుగులాగా పడింది.బ్యాంక్ లింకేజీ ద్వారా సంఘాలకు ఇప్పిస్తున్న లోన్ లో ఒక్కొక సంగం నుండి 3వేల చొప్పున ఇప్పించాలని మాధవిని ఒత్తిడి చేసినట్లు చెప్పుకొచ్చింది.ఇదే కాకుండా సంగబంధంలో ఉన్న 2 లక్షల 30 వేలకు అందులో నుండి 1లక్ష 50 వేల రూపాయలు తనపై అప్పుగా తీసుకొని ఇవ్వాలని సీసీ నాగమ్మ డిమాండ్ చేశారన్నారు.దానికి మాధవి నిరాకరించ డంతో కక్ష్య పెంచుకున్న సీసీ నాగమ్మ మాధవిపై పిడుగులాంటి వార్త గ్రామంలో లేపింది.లక్షల రూపాయలు అవినీతి చేసినట్లు తనపై ఆరోపణలు చేయడంతో గ్రామంలో ఉన్న కొందరు నాపై అనుమానం



పెంచుకొని షోషల్ మీడియాలో ఇష్టానుసా రంగా పోస్టులు పెడుతూ తనను మానసికంగా ఇబ్బందికి గురిచేసినట్లు వాపోయింది.ఇందులో కొందరు లోను డబ్బులు చెల్లించని వారిని పలుమార్లు లోను కట్టాలని గట్టిగా నిలదీయడంతో కక్ష్య పెంచుకొని మరి ఇబ్బంది పెట్టినట్లు కన్నీరు మున్నీరుగా విలపించింది.తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని నల్గొండ డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డికి గత నెల 21న పిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటానని పీడీ శేఖర్ రెడ్డి తెలిపినట్లు బాధితురాలు తెలిపారు.గ్రామంలో కొందరు కావాలని మాదవిపై కక్ష్య పెంచుకొని జిల్లా అధికారులకు పిర్యాదు చేసినట్లు ఆమె అన్నారు.తనపై షోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేసి ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెట్టిన వారిపై జిల్లా ఎస్పి కి పిర్యాదు చేయనున్నట్లు మాధవి తెలిపారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని జిల్లా డిఆర్డిఏ పీడీ శేఖర్ రెడ్డికి పత్రిక ద్వారా కోరింది.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మోత్కూరు మండల అధ్యక్షులుగా శివార్ల శ్రీనివాస్ యాదవ్

మోత్కూరు, జూన్ 12 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాజ్యాధికార పార్టీ మోత్కూర్ మండల అధ్యక్షులుగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన శివార్ల శ్రీనివాస్ యాదవ్ నియామకమయ్యారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింహులు శ్రీనివాస్ యాదవ్ కు నియామక



పత్రం అందజేశారు. మోత్కూరు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆవిర్భవించిందని నరసింహులు పేర్కొన్నారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, బీసీల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మల్లన్నకు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, నాయకులకు శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కలిమేల నరసయ్య, నరేందర్, మహమ్మద్ కాజామియా తదితరులు ఉన్నారు.

## వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్నకు సన్మానం

మోత్కూరు, జూన్ 12 (ప్రజా జ్యోతి):



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు శుక్రవారం హైదరాబాదులో అభినందన సన్మాన సభ జరిగింది. మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తాను మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ ఇలాంటి సన్మానాలు ప్రజా సేవ చేయాలని తనలాంటి వారికి మరింత ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందేలా కృషి చేయాలని తమ సంఘం పెద్దలు చెప్పినట్లు ఆయన వివరించారు.

## సమాజ సేవలో కాంగ్రెస్ నేత బ్రహ్మానందరెడ్డి కుమార్తె

### హెచ్ఆర్పిసిపి తెలంగాణ మహిళా అధ్యక్షురాలిగా కే.కీర్తి సమీరా రెడ్డి

నాగార్జునసాగర్ జూన్ 12ప్రజా జ్యోతి:
రాజకీయాల్లో ప్రజా సేవ చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర



నాయకులు బ్రహ్మానందరెడ్డి అడుగుజాడల్లోనే ఆయన కుమార్తె కే.కీర్తి సమీరా రెడ్డి కూడా సామాజిక సేవా మార్గాన్ని ఎంచుకున్నారు,
ప్రస్తుతం ఎల్.ఎల్.బి అభ్యసిస్తున్న ఆమె,చదువుతో పాటు సమాజ శ్రేయస్సు కోసం చురుగ్గా అడుగులు వేస్తున్నారు,
మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న అంతర్జాతీయ స్థాయి సంస్థ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ లో తెలంగాణ మహిళా అధ్యక్షురాలిగా కీర్తి సమీరా రెడ్డి కీలక బాధ్యతలను చేపట్టారు, నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, కుమార్తె ఇప్పటికే ఆమె చట్టాలపై పూర్తి అవగాహన పెంచుకుంటూ సమాజంలో మహిళలు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేందుకు తండ్రి బ్రహ్మానందరెడ్డి స్ఫూర్తితో ఆమె ముందుకు సాగుతున్నారు.
మానవ హక్కుల ఉల్లంఘనకు గురవుతున్న బాధితులకు అండగా నిలబడతానని, చట్టపరమైన సహాయం అందిస్తూ సంస్థ బలోపేతానికి,ప్రజా సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా కీర్తి సమీరా రెడ్డి పేర్కొన్నారు,ఆమెకు లభించిన ఈ గౌరవప్రదమైన బాధ్యత పట్ల మహిళలు సామాజిక కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ,ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సెలవు రోజుల్లోనూ 'దోస్త్'అడ్మిషన్లు

–ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు

హుజూర్ నగర్ జూన్ 12 (ప్రజా జ్యోతి):
సెలవు రోజుల్లోనూ దోస్త్ అడ్మిషన్లు కొనసాగుతాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రామారావు తెలిపారు. శుక్రవారం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రామారావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లు వెబ్ ఆప్షన్ల ప్రక్రియకు జూన్ 15 చివరి తేదీ అని గుర్తు చేశారు. సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థుల సౌకర్యార్థం శని, ఆదివారాలు సెలవు రోజులు అయినప్పటికీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులందరూ గడువు ముగిసేలోగా కళాశాలను సందర్శించి అడ్మిషన్లు పొందాలని కోరారు.

# అధికారుల నిర్లక్ష్యానికి యువకుడు బలి..

**కోదాడ మండలంలో విద్యుత్ ఘాతంతో మీటర్ రీడర్ దుర్మరణం!**

**నెమలిపురిలో స్తంభంపైనే అనంతలోకాలకు వెళ్లిన రెడ్డిబోయిన గోపి**

**తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు..**

**కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు**

**శాశ్వత ఉద్యోగి కాని వ్యక్తితో ప్రమాదకర పనులు చేయించడంపై గ్రామస్థుల ఆగ్రహం**

**సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే ఆదుకోవాలని డిమాండ్**

కోదాడ రూరల్ (ప్రజా జ్యోతి), జూన్ 12:
సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలో శనివారం ఒక ఘోర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, కనీస భద్రతా ప్రమాణాల లోపం కారణంగా ఒక యువ ప్రాణం గాల్లో కలిసిపోయింది.ద్వారకుంట గ్రామ సమీపంలోని నెమలిపురి గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఏర్పడిన సాంకేతిక అంతరాయాన్ని సరిచేసే క్రమంలో తీవ్ర విద్యుదాఘాతానికి గురై రెడ్డిబోయిన గోపి (20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘోర ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలాన్ని, గ్రామంలో తీరని విషాదాన్ని నింపింది.స్థానికులు మరియు మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.నెమలిపురి గ్రామానికి చెందిన రెడ్డిబోయిన గోపి విద్యుత్ శాఖలో మీటర్ రీడర్గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే, క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత కారణంగానో లేదా స్థానిక అధికారుల ఒత్తిడి వల్లేనో గానీ, అతడు కేవలం మీటర్ రీడింగ్కే పరిమితం కాకుండా విద్యుత్ శాఖ సిబ్బందికి లైన్ హెల్పర్ కూడా పనుల్లో సాయం చేస్తుండేవాడు.ఈ క్రమంలోనే నెమలిపురి గ్రామంలో శనివారం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సమస్యను పరిష్కరించాల్సిందిగా ఉన్నతాధికారులు సూచించడంతో, గోపి విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతు పనులు చేపట్టాడు. అయితే, పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా విద్యుత్ ప్రవాహం జరగడంతో గోపి తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యాడు. కరెంట్ షాక్ ధాటికి స్తంభంపైనే అపస్మారక స్థితికి చేరుకుని వేలాడిపోయాడు.

**ఆసుపత్రికి తరలించేలోపే అనంత లోకాలకు..**

స్తంభంపై యువకుడు కరెంట్ షాక్కు గురికావడాన్ని గమనించిన స్థానికులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయించి, అత్యంత శ్రమతో కూడిన ప్రయత్నం చేసి అతడిని కిందకు దించారు. అపస్మారక స్థితిలో ఉన్న గోపిని ప్రాణాలు కాపాడేందుకు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే దురదృష్టవశాత్తు ఆసుపత్రికి చేరుకునే లోపే గోపి ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధృవీకరించారు.

**ఒక్కగానొక్క కొడుకు.. గుండె పగిలేలా రోదిస్తున్న తల్లిదండ్రులు**

మృతుడు గోపి తన తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు. ఎంతో కష్టపడి పెంచి, ప్రయోజకుడిని చేసుకున్న కొడుకు ఇలా కళ్లముందే కరెంట్ స్తంభంపై శవంగా మారడాన్ని చూసి ఆ తల్లిదండ్రులు, బంధువులు చేసిన రోదనలు హృదయ విదారకంగా మారాయి. "మాకు ఉన్న ఒక్కగానొక్క ఆధారాన్ని పొట్టనబెట్టుకున్నారే" అంటూ వారు గుండెలు బాదుకుంటూ ఏడవడం చూసి అక్కడికి చేరిన గ్రామస్థుల కళ్ల వెంట నీళ్లు తిరిగాయి.ఈ ఘటనపై నెమలిపురి గ్రామ ప్రజలు విద్యుత్ శాఖ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు లైన్ క్లియరెన్స్ (



ఎల్సి ) తీసుకోకుండానే స్తంభంపైకి ఎందుకు పంపించారని ప్రశ్నిస్తున్నారు."శాశ్వత ఉద్యోగి కాని, కనీస శిక్షణ లేదా భద్రతా కవచాలు గ్లౌజ్, బెల్ట్, ఇన్సులేటెడ్ టూల్స్ లేని ఒక మీటర్ రీడర్తో ఇంత ప్రమాదకరమైన లైన్ పనులు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యంతో చేసిన హత్యే" అని గ్రామస్థులు మరియు ప్రజాసంఘాల నాయకులు మండిపడుతున్నారు. గోపి మృతికి కారణమైన పరిస్థితులపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన స్థానిక విద్యుత్ అధికారులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయి రోడ్డున పడిన ఆ పేద కుటుంబానికి విద్యుత్ శాఖ తరపున, ప్రభుత్వ పరంగా తక్షణ ఆర్థిక సహాయం అందించి, అన్ని విధాలా ఆదుకోవాలని గ్రామస్తులు మరియు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## బ్రిలియంట్ స్కూల్ పూర్వ విద్యార్థి నాతి వికాస్‌కు ఘన సన్మానం

ఆత్మకూర్ ఎం జూన్ 12 (ప్రజా జ్యోతి)
ఆత్మకూరు మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్లో ప్రాథమిక విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి నాతి వికాస్ అగ్నివీర్ ఆర్మీ 2025–26 రిక్రూట్‌మెంట్‌లో మొదటి ప్రయత్నంలోనే ప్రతిభ కనబరిచి ఉద్యోగానికి ఎంపికయ్యారు. నాతి స్వామి, గౌరమ్మ దంపతుల



కుమారుడైన వికాస్ సాధించిన విజయంపై పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ఈరోజు బ్రిలియంట్ స్కూల్లో నాతి వికాస్‌ను పాఠశాల యాజమాన్యం తరపున ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు వికాస్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత

తుంగతుర్తి, జూన్ 12,(ప్రజా జ్యోతి):
డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని, డ్రగ్స్ మత్తులో జీవితం నాశనం అవుతుందని ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ...సాంఘిక సమాజం మనందరి బాధ్యత అని డ్రగ్స్ వల్ల సమాజంలో యువశక్తి విచ్ఛిన్నం అవుతుం దని, డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. డ్రగ్స్ వినియోగం



వల్ల శరీరంలో శక్తి తగ్గి మంచి భవిష్యత్‌ను కోల్పోతారన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వాలని, వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పునకు కృషి చేస్తామన్నారు. సాంఘిక వాతావరణం నెలకొని ఉన్న ప్రాంతాలు మాత్రమే సత్వర అభివృద్ధి సాధిస్తాయని శాంతిభద్రత పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అనీ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మహిళలు చిన్నారులతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సైబర్ నేరాల బారిన పడిన వెంటనే షి టీమ్స్ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గురుస్వామి, రావులపల్లి, వెంపటి, సర్పంచులు చింతకుంట్ల మనోజ్, తప్పట్ల ఎల్లయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "చాయ్ పే చర్చ" కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

మోత్కూరు, జూన్ 12 (ప్రజా జ్యోతి):
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ12 సంవత్సరాల ప్రజా సేవా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ మోత్కూరు



మండల పార్టీ ఆధ్వర్యంలో మండల నాయకులతో "చాయ్ పే చర్చ" కార్యక్రమం శుక్రవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, దేశ ప్రగతికి చేపట్టిన సంస్కరణలపై నాయకులు చర్చించారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రధాని మోదీ నాయకత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు, పనక బండ ఉప సర్పంచి రాధారపు మల్లేశం, గుంటి సతీష్, నార్సింగ్ మహేష్, పత్తి బసవ శివ, నాయకులు బండ నరసింహ, ఇట్టబోయిన ఆంజనేయులు, నాయనీ ఉపేందర్, బత్తిని సతీష్ , ముక్కామల గణేష్ , శివ, నరేందర్, వెంకటేష్, నారసింహ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం

నాగార్జునసాగర్,జూన్12 ప్రజా జ్యోతి:
అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం ట్రైనీ ఐఏఎస్ ల బృందం సందర్శించింది. కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు,2025 బ్యాచ్ కు సంబంధించిన ఐఏఎస్ అధికారులు శ్రీకాంత్ రెడ్డి,సాయి శివాని,పారస్ కుమార్లు తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబ





తెలంగాణ దర్శన్ లో భాగంగా నాగార్జునసాగర్ లోని తెలంగాణ టూరిజం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న ఈ బృందానికి మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను,బుద్ధవనాన్ని సందర్శించారు.బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనం, జాతకవనం,ధ్యానవనం స్తూపవనాలను సందర్శించి మహాస్థూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.మహాస్తూపం లోని ధ్యాన మందిరంలో వీరిచే బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన బుద్ధ జ్యోతులను వెలిగింప జేపించి బుద్ధవనం డ్డారు,మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏప్రిల్ 29 నుండి జూన్ 14వ తేదీ వరకు శిక్షణ పొందుతున్నారు,దీనిలో భాగంగా ఈనెల 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు,దీనిలో భాగంగా శుక్రవారం నాగార్జునసాగర్ ను సందర్శించారు,వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు వివరాలను,బుద్ధవనం విశేషాలను వివరించారు,వీటితోపాటు పెద్దవూర తాసిల్దార్ కాసిం,ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి,సాగర్ ఎస్ ఐ సతీష్,సాగర్ డ్యామ్ జె ఇ విజయ్,ఎస్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్ ఐ రఘ తదితరులు ఉన్నారు.

# యూరియా రైతుల నానా హైరానా

- యాప్ విధానంతో ఎరువుల కోసం రైతుల అవస్థలు
- అంక్సాపూర్‌లో రోడ్డెక్కిన అన్నదాతలు
- జాతీయ రహదారిపై ధర్నాతో స్తంభించిన రాకపోకలు
- కలెక్టర్ స్పందించాలని రైతుల డిమాండ్
- ఆరు లారీల యూరియా సరఫరాకు అధికారుల హామీ







ప్రజాజ్యోతి, వేల్పూర్, జూన్ 12: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన వేళ యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. యూరియా పంపిణీలో అమలవుతున్న యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే ఎరువులను అందించాలని డిమాండ్ చేస్తూ అంక్సాపూర్ గ్రామ రైతులు ఆందోళనకు దిగారు. గురువారం పెద్ద సంఖ్యలో రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. యూరియా అందక పంటల సాగు పనులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "యూరియా ఇవ్వాలి", "యాప్ విధానం ఎత్తివేయాలి", "కలెక్టర్ వెంటనే స్పందించాలి" అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు.రైతుల ధర్నాతో కొంతసేపు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న బాల్కొండ సీఐ జన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా, రేపటిలోపు ఆరు లారీల యూరియాను అంక్సాపూర్ గ్రామానికి సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. అయితే యాప్ విధానం కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు.

# అనారోగ్యంతో వృద్ధుడి ఆత్మహత్య: ఎస్సై సతీష్



నవీపేట్: (ప్రజా జ్యోతి): మండలంలోని పాల్ద గ్రామంలో గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో తీవ్ర అనారోగ్య కారణాలతో మనస్థాపానికి గురై బురుగుల గంగాధర్ వయసు 65 ఇతని స్వగ్రామం కల్లెడ 15 సంవత్సరాల క్రితం అతని భార్య మరణించడంతో పాల్ద గ్రామంలో నివాసం ఉంటున్నాడు అతని ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో పురుగుమందు సేవించి మృతి చెందడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు. కుటుంబ సభ్యులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించక రాత్రి సుమారు 12.30 గంటల నిమిషాల సమయంలో మరణించడం జరిగిందని మృతుడి అల్లుడు ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

# మోటార్ సైకిల్ అదుపుతప్పి యువకుడు మృతి



నవీపేట్: (ప్రజా జ్యోతి) మండలంలోని యంచ గ్రామానికి చెందిన దాసరి ధనుష్ కుమార్ వయసు 16 సంవత్సరాలు ఇతడు గురువారం రాత్రి సుమారు11:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన బావకు చెందిన మోటార్ సైకిల్ తీసుకొని బయటకు వెళ్లి గ్రామ శివారులోని చెక్‌పోస్ట్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో గుర్తుతెలియని బొలెరో వాహనం అతని ఢీకొట్టగా అతని తలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు చికిత్స నిమిత్తం నిజామాబాద్ మనోరమ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 6 గంటలకు మృతి మృతి చెందారు. మృతుని తండ్రి దాసరి లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గుర్తుతెలియని బొలెరో వాహన యజమాని గుర్తించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఎస్సై సతీష్ తెలిపారు.

### బీజేపీ కిషన్ మోర్చా ఆధ్వర్యంలో

# యూరియా కొరకు ఎమ్మార్వోకు వినతిపత్రం





సిరికొండ ( ప్రజా జ్యోతి )జూన్ 12 సిరికొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సిరికొండ మండల కిషన్ మోర్చా అధ్యక్షులు చౌటుపల్లి ప్రభాకర్, బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్ రవీందర్రావుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది యూరియా యాప్ లో కాకుండా షాప్ లో అందించే విధంగా చర్యలు చేపట్టాలని. వరి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత, ఆన్లైన్ బుకింగ్ విధానంలో ఉన్న సాంకేతిక సమస్యలు, సూర్య అందుబాటులో లేక దొరుకుతుందో లేదో అన్న భయంతో రైతులు పడుతున్న ఇబ్బందులను తహసిల్దార్ గారి దృష్టికి తీసుకెళ్లారు రైతులు యాప్ లో బుక్ చేసుకున్నప్పటికీ సరైన సమయంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు యూరియా పంపిణీ మరింత పారదర్శకంగా నిర్వహించి, స్థానిక సొసైటీలు మరియు ఎరువుల దుకాణాల ద్వారా రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తూంపల్లి సర్పంచ్ జినుక రాజేందర్ బిజెపి నాయకులు, రాజేశ్వర్ రెడ్డి, ధర్పల్లి బాబురావు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# ఐసీడీఎస్ అంగన్వాడి

### ఫ్రీ ప్రైమరీ పిఎం కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి: వేతనాలు సకాలంలో చెల్లించాలి





బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జూన్ 12 నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి టీచర్ హెల్పర్ కు ప్రతినెల 1వ తేదీ వేతనం చెల్లించాలి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పి ఎం సి మొత్తం 4 131 కేంద్రాలు తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి ఐసిడి ఎస్ బలోపేతం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి వేతనాలు సకాలంలో రావట్లేదు ఎప్పుడొస్తాయో స్పష్టత ఉండట్లేదు దీనివల్ల అంగన్వాడి ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున వేతనాలు ప్రతి నెల ఒకటవ తేదీ వచ్చే విధముగా ప్రభుత్వం నిర్ణయము చేయాలి రాష్ట్ర ప్రభుత్వం తేదీ 26 526 నా జారీ చేసిన ఆర్ సి నెంబర్ 8 3 0 2 8 4 2 1 0 2 టి ఎస్ ఎస్ పి డి జి టి 620 25 సరుకులర్ తక్షణమే రద్దు చేయాలి గత ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్ణయం చేయాలని ఐసిడిఎస్ కు అత్యంత ప్రమాదకరమైన ప్రస్తుత ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి ఐసిడిఎస్ లో బలోపేతం చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి కోరుతున్నాం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70'000 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారు వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు అత్యధికులు ఉన్నారు నేటికి వీరికి ఎలాంటి చట్టభద్రత సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు 18000 వేతనం పెంచుతామని పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటి ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్ పిఆర్సిఎస్ తదితర డబ్బులను సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు ఖాళీ పోస్టులు భరితి తదితర ఇతర అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి వీటన్నిటిని పరిష్కరించాలని కోరడం జరిగింది పై అంశాల్లో పాటు ఐసిడిఎస్ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ ఈ పి 2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి రాష్ట్రంలో తేదీ తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి ఫ్రీ ప్రైమరీ పిఎం శ్రీ ఫ్రీ ప్రైమరీ పిఎంసి విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి డిమాండ్స్ /ఆర్ సి నెంబర్ 8 3 0 8 284/ 21 /02 /టి ఎస్ ఎస్/ పి డి జి టి 6 2025 సరుకులర్ తక్షణమే రద్దు చేయాలి గత రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ఫ్రీ ప్రైమరీ పిఎంసి మొత్తం నాలుగు వేల ఒక వంద ముప్పై కి కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగించడం వెంటనే ప్రభుత్వ నిర్ణయం చేయాలి అన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల అంగన్వాడి అధ్యక్షురాలు ప్రమీల గంగ లక్ష్మి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొని మండల విద్య అధికారికి స్వామి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించడం జరిగింది.

# చెట్లను నరకొద్దు పచ్చదనాన్ని పెంచండి

### - అడవి శాఖ అధికారి రహిమోన్ బట్



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 12 ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పరివర్ణాన్ని కాపాడుకుందాం. క్లీన్ అండ్ గ్రీన్ అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు మొక్కలను నాటి పరివరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. చెట్లు ప్రకృతి అమూల్యమైన సంపద అని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నరకవద్దని ప్రజలకు సూచించారు పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చునని రవి మోహన్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేంజ్ సెక్షన్ ఆఫీసర్ భాస్కర్. ప్రభాకర్ మానస. బీట్ ఆఫీసర్లు రాకేష్ నవీన్. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కూడా పాల్గొని మొక్కలు నాటి పరివరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

# యూరియా బుకింగ్ యాప్‌లో మార్పులు చేయాలి



ప్రజాజ్యోతి, మెండోరా జూన్ 12 రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ యూరియా బుకింగ్ యాప్ కారణంగా రైతులు క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే తగిన మార్పులు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం యాప్‌లో యూరియా బుకింగ్ కోసం మండల స్థాయిని యూనిట్‌గా తీసుకోవడం వల్ల గ్రామీణ రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. యాప్ సూచించిన పంపిణీ కేంద్రాలు అనేక గ్రామాలకు దూరంగా ఉండటంతో రైతులు అదనపు రవాణా ఖర్చులు భరించాల్సి వస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రాలకు బదులుగా రైతులకు సమీపంలో ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక ఎరువుల దుకాణాలను పంపిణీ కేంద్రాలుగా గుర్తించాలని ఆయన కోరారు. దీంతో రైతులకు సమయం, ధనం ఆదా అవుతుందని అన్నారు. అలాగే ప్రస్తుత వానాకాల సీజన్‌లో రైతులు ఇప్పటికే వరి నాట్లు వేసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ఒక ఎకరానికి ఎన్ని బస్తాల యూరియా కేటాయిస్తారనే విషయంపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వకపోవడం రైతాంగంలో అయోమయానికి దారితీస్తోందని అనిల్ పేర్కొన్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే యూరియా బుకింగ్ యాప్‌లో అవసరమైన సాంకేతిక మార్పులు చేపట్టి, ఎకరానికి యూరియా కేటాయింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసి రైతులకు ఉపశమనం కల్పించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి అనిల్ కోరారు. ఈ విషయమై మెండోర మండల తాసిల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎం. ముత్యంరెడ్డి, కార్యకర్తలు సాయరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### గడ్డం ఇందుప్రియపై సోషల్

# మీడియాలో అనుచిత పోస్టులు: జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

కామారెడ్డి ప్రతినిధి జూన్ 12. (ప్రజాజ్యోతి) సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో అసత్య ప్రచారం చేస్తూ, వ్యక్తిగతంగా దూషిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు గడ్డం ఇందుప్రియ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాను గతంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో మహిళా నాయకురాలిగా చురుకుగా పనిచేస్తున్నానని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక కొందరు వ్యక్తులు పక్కా ప్రణాళికతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా తనపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వ్యక్తులపై కేసు నమోదైందని గుర్తు చేశారు. అయినప్పటికీ అదే తరహాలో మళ్లీ ఫేస్‌బుక్, వాట్సాప్ వేదికల ద్వారా తనపై మరియు కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోస్టులు పెడుతున్నారని పేర్కొన్నారు.ఈ వ్యవహారంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీతో పాటు ఆయన అనుచరులుగా పేర్కొన్న ఇలియాస్, ఇసాక్ షేరు, ముక్తార్, పర్వేజ్ అహ్మద్ తదితరుల పాత్రపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు.తనపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ ప్రచారం జరుగుతోందని ఆమె అన్నారు. మహిళగా రాజకీయంగా ఎదుగుతున్న తనను అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.అలాగే మహిళల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్న వారిపై మహిళా కమిషన్‌కు, పార్టీ క్రమశిక్షణ కమిటీకి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. "ఏమైనా సరే ఎవరికి భయపడే ప్రసక్తే లేదు. నిజం కోసం, నా గౌరవం కోసం చట్టబద్ధంగా పోరాడుతాను" అని గడ్డం ఇందుప్రియ స్పష్టం చేశారు.



### కళ్యాణ లక్ష్మీ,

# షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి



బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 12 బీబీపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శుక్రవారం రోజున కామారెడ్డి శాసనసభ్యులు కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, బీబీపేట గ్రామ సెక్రెటరీ రమేష్, బీబీపేట గ్రామ సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఇస్సానగర్ సర్పంచ్ ధర్మగారి రాజా గౌడ్, మందాపూర్ సర్పంచ్ హరీష్ యాదవ్, బాపురెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఆముదాల నరేందర్, రంజిత్ గౌడ్, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# దేశానికి రైతు వెన్నుముక

### యాడవరం సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి





బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 12 దేశానికి రైతే వెన్నెముక అని రైతు లేనిదే రాజ్యం లేదని అలాంటి రైతుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాయని అట్టి పథకాలను రైతులు వినియోగించుకోవాలని యాడవరం సర్పంచ్ గొబ్బూరు సుధారాణి బాపురెడ్డి కోరారు. వచ్చే వర్షాకాలంలో వ్యవసాయ అధికారులు సూచించిన విధంగా సన్నవడ్లును పండించాలని మరియు పంట మార్పిడి చేసి భూమిలోని సారవంతంగా పెంపొందించి అధిక దిగుబడులను పొందాలని ఆమె కోరారు. సాంకేతిక పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని సేంద్రియ ఎరువుల ఉపయోగంతో అధిక దిగుబడి సాధించాలని ఆమె కోరారు. రైతుల సంక్షేమం వ్యవసాయ రంగ అభివృద్ధి ద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు.

### మూడు రోజుల్లో

# ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



నాగిరెడ్డిపేట్,జూన్ 12(ప్రజాజ్యోతి); మూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్,వాడి,లింగంపల్లి కలాన్,బంజారాలతో పాటు తాండూర్ సొసైటీ పరిధిలోనీ ఆత్మకూర్, జలాల్ పూర్,రాఘవపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం తరలింపులో జాప్యం జరగకుండా లారీల సంఖ్యను పెంచి మూడు రోజుల్లో వరిధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ యాసంగికి 401 కొనుగోలు కేంద్రాల ద్వారా 4 లక్షల 41వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, దీనికి గాను 60వేల 620 మంది రైతుల ఖాతాలో రూ.1006 కోట్ల రూపాయలు చెల్లించామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు,డిఎం శ్రీకాంత్,డిటి సురేష్,తహసీల్దార్ భిక్షపతి, ఏపీఎం రాంనారాయణ గౌడ్,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడీ గంగారెడ్డి,సీఈవో మురళి,ఆయా గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను విడనాడదాం..

● మున్సిపల్ కమిషనర్ సాయికుమార్




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పర్యావరణానికి ముప్పుగా మారిన ఏకకాల వినియోగ ప్లాస్టిక్‌ను పూర్తిగా నియంత్రించాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం స్థానిక వ్యాపారులతో అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు.. ప్లాస్టిక్‌కు బదులుగా బట్ట, గన్నీ సంచులను వాడాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాన్ల కంటే ఎక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను మాత్రమే అత్యవసరంగా వాడాలని స్పష్టం చేశారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండలి అధికారి కుమార్ పాటక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# వన సంపదకు హాని చేస్తే.. జైలుకే

● నర్సాపూర్ అటవీ క్షేత్రాధికారి దివ్య

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్, కౌడిపల్లి, శివంపేట్ మండలాల పరిధిలో అటవీ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు తప్పవని నర్సాపూర్ అటవీ క్షేత్రాధికారి దివ్య హెచ్చరించారు. అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించడం, చెట్లు నరకడం, భూములు ఆక్రమించడం, నిప్పు పెట్టడం, ఇసుక, మట్టి తరలించడం, వన్యప్రాణులను వేటాడటం తీవ్ర నేరాలని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే అటవీ సంరక్షణ, వన్యప్రాణి, వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడమే కాకుండా.. నేరాలకు ఉపయోగించిన ట్రాక్టర్లు, లారీలు, జేసీబీలు, బైక్‌లను జప్తు చేసి ప్రభుత్వపరం చేస్తామని హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ (జి) ప్రకారం ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యతని, అటవీ నేరాలు జరుగుతుంటే వెంటనే రేంజ్ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు.

# మత్తు పదార్థాలను నియంత్రించాలి

●రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించొద్దు ●జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి జూన్ 12:** కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా చర్యల అమలు ,మత్తు పదార్థాల నిర్మూలనపై శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతా లను గుర్తించి అవసరమైన హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ద్విచక్ర





వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదా రులు సీటు బెల్టులు వినియోగించడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. విద్యార్థులు, యువత లో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, చట్ట విరుద్ధంగా మత్తుపదార్థాల విక్రయాలు, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవం తంగా నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో, ఆర్ అండ్ బి ఈ, ఈ వేణు, డీఎస్పీలు ,జిల్లా రవాణా శాఖ అధికారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఎక్సైజ్ అధికారులు,మున్సిపల్ అధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమ, విద్యారంగాల సమన్వయంతోనే ప్రగతి

● సాంకేతిక విభాగం డైరెక్టర్ రాజీవ్ జ్యోతి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అంతరిక్ష రంగంలో ఆవిష్కరణలు రావడానికి పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యం ఎంతో అవసరమని కేంద్ర అంతరిక్ష మంత్రిత్వ శాఖ సాంకేతిక విభాగం డైరెక్టర్ రాజీవ్ జ్యోతి పేర్కొన్నారు. బీవీఆర్ఐటీ కళాశాలలో నిర్వహిస్తున్న వామ్స్ అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే మాట్లాడుతూ.. అంతరిక్ష నిపుణుల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. సదస్సులో భాగంగా ఉ మెన్ ఇన్ ఇంజనీరింగ్ సెషన్‌లో సీఎస్ఐఆర్ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.బాలమతి చౌదరి, ఇస్రో శాస్త్రవేత్త డా.హిమాని సైనీ పాల్గొని సాంకేతిక రంగంలో మహిళల ప్రాధాన్యతను వివరించారు. సెమీకండక్టర్ మిషన్‌పై నిర్వహించిన వర్క్‌షాప్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో 18 దేశాల ప్రతినిధులు, విదేశీ శాస్త్రవేత్తలు, కళాశాల డైరెక్టర్ డా.లక్ష్మీ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రేపు మెదక్‌లో మాత

# నల్ల పోచమ్మ అమ్మవారికి బండ్ల ఊరేగింపు

• అమ్మవారి కృపకు పాత్రులు కావాలి • ఆలయ ధర్మకర్తల పిలుపు





**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 12:** జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ మెదక్ లో వెలసిన శ్రీ మాత నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో మృగశిర కార్తెల సందర్భంగా (ఆదివారం) సాయంత్రం బండ్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు ఎల్. లింగారెడ్డి, ఎల్. మల్లారెడ్డి, ఎల్. రాంరెడ్డి ఒక శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చార ణల మధ్య పంచామృతా భిషేకం నిర్వహించబడు తుందని తెలిపారు. అనంతరం పట్టు వస్త్రాలు,వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అలాగే భక్తులచే అమ్మవారికి ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమం ఉంటుందని, సాయంత్రం 6 గంటలకు బండ్ల ఊరేగింపు వైభవంగా జరుగుతుందని తెలిపారు. మెదక్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్తలు కోరారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

● పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
● డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలి
● మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 12:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా నిలుస్తూ, వారి ఫిర్యాదులను సక్రమంగా నమోదు చేయడంలో సహకరించాలని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అవసరమైన సహాయం అందించాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో లోపాలు గుర్తించిన అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ క్రమశిక్షణకు పెద్దపీట వేస్తున్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శుక్రవారం మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసులు, నేర నియంత్రణ చర్యలు, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. కేసుల విచారణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాల నతో విధులు నిర్వహించా లని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న చర్యలపై ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనదా రులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించా రు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన ఎస్పీ, ముఖ్య కూడళ్లు, వ్యాపార ప్రాంతా లు, ప్రమాదకర ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఎప్పటిక ప్పుడు పనిచేసేలా చూడాలని అధికారులకు సూచించారు. నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేసి నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవం తంగా వినియోగించాలని తెలిపారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ, విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించా రు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట మెదక్ టౌన్ సీఐ మహేష్, ఎస్సై ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కడవేర్గు సర్పంచ్ తాళ్లపల్లి రమేష్‌కు ఘన సన్మానం



**చేర్యాల, జూన్ 12(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలం కడవేర్గు గ్రామ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన తాళ్లపల్లి రమేష్ కు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సర్పంచ్ రమేష్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకులు రాజకీయాల్లో రాణించడం అభినందనీయమన్నారు. కడవేర్గు గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ ,తన పరిపాలనతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని రమేష్ కు మహాసభ తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. తనను ఘనంగా సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులకు సర్పంచ్ తాళ్లపల్లి రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా,కడవేర్గు గ్రామ సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ఈ సందర్భంగా రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభకు చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత



**ములుగు,జూన్ 12 (ప్రజా జ్యోతి)** పశువులను తరలిస్తున్న కంటైనర్ను ములుగు పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. శుక్రవారం ఉదయం ములుగు ఎస్సై రఘుపతి సిబ్బందితో కలిసి ములుగు చౌరస్తా రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న క్రమంలో సిద్దిపేట వైపు నుండి హైదరాబాద్ వెళు _న్న ఓ కంటైనర్ ను అనుమానం వచ్చి తనిఖీ చేయగా కంటైనర్ లో సుమారు 84 పశువులను అక్రమంగా నిర్బంధించి హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. పశువులను తీసుకొని వెళుతున్న ఉత్తరప్రదేశ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు సర్వర్,ఇస్తేకర్,వాజిద్ లను అదుపు లోకి తీసుకొని ప్రశ్నించగా సంగారెడ్డి కి చెందిన కంటైనర్ యజమాని రఫిక్ అని విజయవాడ హనుమాన్ జంక్షన్ నుండి పశువులను హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిపారని అన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణ అందరి బాధ్యత

● ప్రతి ఒక్కరు కాటన్ సంచులను వాడాలి
● ప్లాస్టిక్ వస్తువులు విక్రయించిన వినియోగించిన చర్యలు తప్పవు
● దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్, శ్రీరామ్ సంగీత – రవీందర్






**దుబ్బాక ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి)** మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిర్మూలన అత్యవసరమని, దాని నియంత్రణకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని వివిధ దుకాణదారులు, హోటల్ నిర్వాహకులు, ఫంక్షన్ హాల్ నిర్వాహకులకు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, దాని నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ దుబ్బాక సాధనలో భాగంగా మున్సిపాలిటీలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులు వాడవద్దని, ప్లాస్టిక్ సంచులకు బదులుగా జనపనార, కాటన్ సంచులను వాడటం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్న వ్యాపారుల నుంచి మొదలుకొని పెద్ద వ్యాపారుల వరకు ప్లాస్టిక్ బ్యాగులను వినియోగదారులకు అంటగడుతున్నారని, ప్రధాన వీధుల్లో, శివారు ప్రాంతంలో చెత్త కన్నా ప్లాస్టిక్ బ్యాగులు, గ్లాసులు, వస్తువులే ఎక్కువగా కనబడుతున్నాయని తెలిపారు. రానున్న నెల రోజుల్లో పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల విక్రయాన్ని, వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, ప్లాస్టిక్ వస్తువులు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫంక్షన్ హాల్స్ లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల స్థానంలో స్టీల్ పాత్రలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఆస సులోచన, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

●సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



**తొగుట, జూన్ 12(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ప్రజలకు వారు చేసిన సేవలే చిరకాలం నిలిచిపోతాయని సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుడి కందుల గ్రామంలోని రైతు వేదికలో బదిలీపై వెళుతున్న వ్యవసాయ విస్తరణ అధికారి దేవేందర్, పంచాయతీ కార్యదర్శి రజని లకు గ్రామ సర్పంచ్ కన్నయ్యగారి లక్ష్మి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల జీవితంలో బదిలీలు సహజమన్నారు. ఉద్యోగులు గ్రామాలలో చేసిన సేవలనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారన్నారు. రాత్రింబవళ్లు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగే ఉద్యోగులు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామస్తులందరూ అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, ఉపసర్పంచ్ పర్శయ్య, వార్డు సభ్యులు, నూతన పంచాయతీ కార్యదర్శి రవి, మాజీ సర్పంచ్ మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లు గారి శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్, పరమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబాలకు

# బాసటగా కాంగ్రెస్ పార్టీ

● బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత
● నూతన తాహసిల్దార్‌కు సన్మానం
● మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్





**దుబ్బాక ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి)** నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ అన్నారు. శుక్రవారం రోజున 18 వ వార్డు చెందిన కారం కంటి యాదమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో సంతోషాన్ని నింపాడన్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.

**– నూతన తాహసిల్దార్‌కు సన్మానం**

దుబ్బాక నూతన తాహసిల్దార్ గా మోతి సింగ్ బాధ్యతలు చేపట్టగా వారిని శుక్రవారం రోజున కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .... నూతన తహసిల్దార్ పార్టీలకు అతీతంగా విధులు నిర్వహించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్ , 20వ వార్డు ఇంచార్జ్ ఐరేని సాయి తేజ గౌడ్, పిట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**చేసిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి**





**కొత్తూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆకస్మిక తనిఖీ చేశారు.కార్యాలయ లావాదేవీలకు సంబంధించిన ప్రధాన రికార్డులను పరిశీలించారు.మున్సిపల్ ఆదాయ,వ్యయాలపై ఆరాతీశారు.పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా విషయంలో ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ లో కంపోస్ట్ యాడ్, అమృత్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను,నగరాభివృద్ధిలో భాగంగా రూ.80 లక్షలతో నిర్మిస్తున్న పార్కు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. అనంతరం మున్సిపాలిటీలో ఇండ్ల టాక్సీలు అధికంగా ఉండడంతో పై అధికారులతో మాట్లాడి విచారణ చేపడతామని అన్నారు.అక్రమ షెడ్లు,లేఅవుట్ల విషయంలో కఠినంగా వ్యవహరిండంతో పాటు, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ట్యాక్స్‌లను వసూలు చేసి ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేయడం వలన అభివృద్ధిలో ఆటంకం

**- బోయినపల్లి డివిజన్‌లోని సమస్యలపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం**
**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




**కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బోయిన్పల్లి వార్డ్ ఆఫీసులో డి.సి డాకు నాయక్, మాజీ కార్పొరేటర్ ముద్దాం నరసింహ యాదవ్, అన్ని విభాగాల అధికారులతో కలిసి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా బోయిన్పల్లి డివిజన్‌లోని కాలనీ అసోసియేషన్ వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వీకరించి సంబంధిత అధికారులకు పరిష్కరించే విధంగా అక్కడికక్కడే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, ఇక్కడ ఉన్న ప్రాంతాలను మల్కాజ్గిరి జోన్లో కలపడం వల్ల అధికారులకు సమన్వయ లోపం జరిగి పనుల్లో ఇబ్బంది జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వారి ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వివరించారు. కోయబస్తీలో వాటర్ బోరు పనిచేయక ఇబ్బంది పడుతున్నామని, అలాగే విటల్ ఎంక్లేవ్‌లో డ్రైనేజ్ సమస్య, అస్మత్పేట స్మశాన వాటిక అభివృద్ధి, అనేక ప్రాంతాల్లో వీధిలైట్లు, వాటర్ పైప్లైన్ల ఇబ్బంది, నీటి ప్రెజర్ రాక ఇబ్బందులు ఇలా అనేక సమస్యలను అసోసియేషన్ సభ్యులు అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సత్వరమే వారు అందించిన సమస్యలను తీర్చాలని లేని ఎడల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి అయినా వెనుకాడను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, నాయకులు బలవంత రెడ్డి, మక్కల నర్సింగరావు, హరినాథ్, జంగయ్య, యాదగిరి, నరేంద్ర గౌడ్, లలిత గౌడ్, కర్రె లావణ్య, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలి!

**- వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు**
**- ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా:**
**- సూపర్ డెంట్‌కు వినతి పత్రం అందించిన ఉపాధి కూలీలు**



**ఇబ్రహీంపట్నం జూన్ 12 ప్రజాజ్యోతి :** ఉపాధి హామీ పనిలో రెండుసార్లు ఫోటో తీసే విధానం రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం సూపర్ డెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాకి రమేష్, చాతాళ్ల జంగయ్య మాట్లాడుతూ... ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు ప్రతిరోజు రెండుసార్లు ఫోటో తీయడం ద్వారా సిగ్నల్ రాకపోవడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి. జి.రామ్. జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మ గాంధీ పేరుతో ఉన్న ఉపాధి చట్టాన్ని కొనసాగించాలి. పని ప్రదేశంలో నీళ్లు, నీడ కల్పించాలి. పెండింగ్ లో ఉన్న మూడు వారాల డబ్బులు వెంటనే చెల్లించాలి. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం పూట మాత్రమే పనులు చేయించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26,000 రూ. జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని గ్రామాల్లో సీనియర్ మేట్లను ఎఫ్.ఏ లుగా నియమించాలన్నారు. పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు కూలీ రేటు 800 రూ. పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు సామెల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు మేడిబాయ్ ఆనంద్, మండల సహాయ కార్యదర్శి దయ్యాల గణేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గరాములు, సీఐటీయూ జిల్లా నాయకులు తులసిగారి నర్సింహ, నాయకులు బండి సత్తన్న, యాదగిరి, చెరుకూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# షీ టీం తో మహిళల భద్రతకు భరోసా : షీ టీం ఇంచార్జ్ నర్సిములు



**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రతకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజలు పోలీస్ శాఖ తోపాటు షీ టీంను సంప్రదించాలని షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని లేబర్ అడ్డ వద్ద పరిగి సబ్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షీ టీం ఇంచార్జ్ నర్సిములు హాజరై కార్మికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ మహిళల భద్రత, బాలల సంరక్షణ కోసం షీ టీం నిరంతరం పనిచేస్తోందన్నారు. మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు, కుటుంబ హింస వంటి ఘటనలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు నిర్భయంగా షీ టీంను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్-100, మహిళల హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నిరోధం, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ అలాగే ఆన్‌లైన్ మోసాల నివారణ, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ హెల్ప్‌లైన్ 1930 సేవల గురించి వివరించారు. అదేవిధంగా షీ టీం చేపడుతున్న ప్రత్యేక పెట్రోలింగ్, మహిళా భద్రతా చర్యలు, పాఠశాలలు--కళాశాలల వద్ద పర్యవేక్షణ, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యకలాపాల గురించి కూడా వివరించారు.

ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు సావిత్రి, శోభతో పాటు డెయిలీ లేబర్ కార్మికులు పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సర్కార్ బడి పిలుస్తుంది రా

- మీ పిల్లలకు మా బడిలోనే మంచి భవిష్యత్తు
- నాణ్యమైన విద్య కోసం పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించండి
- గ్రామ సర్పంచు శరణ్
- ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప




**తాండూరు జూన్ 12 ప్రజా జ్యోతి :** సర్కారు బడి పిలుస్తుంది రా అంటూ జినుగుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగప్ప ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శరన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ శరణ్, ప్రధానోపాధ్యాయుడు నాగప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన విద్యార్థులను స్థానిక పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు మంచి ప్రావీణ్యం కలిగి విద్యార్థుల మానసిక స్థితిగతులను గుర్తించగలిగిన ఉపాధ్యాయ బృందం బోధన విధానం ఉంటుందని చెప్పారు. ఎందుకు గాను విశాలమైన తరగతి గదులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు వంటివి అందించడం జరుగుతుందని చెప్పారు. ఇలాంటి అవకాశాలు ఇవ్వడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన చదువుపై గ్యారెంటీ ఇవ్వగలిగే సామర్థ్యవంతమైన నమ్మకాన్ని కలిగించే ప్రభుత్వ పాఠశాల మీ పిల్లలను ఆహ్వానిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ పద్మ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తుల్జమ్మ, అంగన్వాడి టీచర్స్ అనిత, సునీత,నీలమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు జయశ్రీ, భాగ్యశ్రీ, స్వప్న కుమారి, భాను ప్రకాష్,నర్సింలు, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## కడ్లాపూర్ రైతుల దీక్షకు మద్దతుగా వెళ్తుండగా

# మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అరెస్ట్

**- రంగాపూర్ చౌరస్తా వద్ద అడ్డుకున్న పోలీసులు - చెంగోముల పోలీస్ స్టేషన్‌కు తరలింపు, పోలీసులతో వాగ్వాదం**





**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్ గ్రామ రైతులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇవ్వవద్దంటూ గ్రామ సర్పంచ్‌తో పాటు రైతులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పరామర్శించేందుకు వెళ్తున్న సమయంలో రంగాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు ఆయనను అడ్డుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పోలీసుల చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, "మేమేమైనా దొంగలమా? మమ్మల్ని ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు?" అంటూ ప్రశ్నించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఆయనకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం పోలీసులు మహేష్ రెడ్డిని అదుపులోకి తీసుకుని మన్నెగూడ--చెంగోముల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రైతుల సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా మద్దతు తెలిపేందుకు వెళ్తున్న తనను అడ్డుకోవడం సరైంది కాదని మహేష్ రెడ్డి అన్నట్లు తెలుస్తోంది. కడ్లాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదన నేపథ్యంలో రైతులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే అరెస్ట్‌తో ఈ అంశం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

## కాడ్లపూర్ రైతుల ఆమరణ దీక్షకు బీఆర్ఎస్ నేతల మద్దతు

**- పంట భూముల్లో ఇండస్ట్రియల్ కారిడార్ వద్దంటూ ఉద్యమం**
**- సర్పంచ్ ఆరోగ్యం విషమిస్తున్నా స్పందించని ప్రభుత్వం అంటూ విమర్శలు**




**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** పంటలు పండించే సారవంతమైన వ్యవసాయ భూముల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కాడ్లపూర్ రైతులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు బీఆర్ ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. రైతుల భూములను బలవంతంగా సేకరించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు మాజీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ దోమ వైస్ ఎంపీపీ మల్లేశం, కౌన్సిలర్ జాక్ రవికుమార్, మిట్టకోడూరు సర్పంచ్ మాణిక్యం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ సేవియా నాయక్ తదితరులు రైతులకు సంఘీభావం ప్రకటించారు. రైతుల జీవనాధారమైన భూములను పరిశ్రమల పేరుతో తీసుకోవడం అన్యాయమని, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ముందుకు సాగడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 42 గంటలకు పైగా కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష కారణంగా కాడ్లపూర్ సర్పంచ్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని విమర్శించారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని నాయకులు డిమాండ్ చేశారు. దీక్షా శిబిరంలో రైతులు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంట్రింగ్ అసోసియేషన్ తాపీ మేస్త్రీలను అవమానపరిచే విధంగా వాక్యాలు చేయడం సరికాదు

**- తాపీ మేస్త్రిని హఠావ్...సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి**
**- తాపీ మేస్త్రీలకు సెంట్రింగ్ మేస్త్రీలు బహిరంగ క్షమాపణ చెప్పాలి - క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్లే ప్రసక్తే లేదు**
**- ర్యాలీ, నిరసన తెలిపిన భవన నిర్మాణ కార్మికులు**






**కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** మే 16న సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు పనులు బందు పెట్టి తాపీ మేస్త్రిని హఠావ్ కాంట్రాక్టర్స్ కు బచావో అన్న నినాదాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల భవన నిర్మాణ పనులను బంద్ చేసి వాళ్ల క్షమాపణ చెప్పేంతవరకు భవన నిర్మాణ పనులకు వెళ్ళమని భవన నిర్మాణ కార్మికులు తేల్చి చెప్పేశారు. శుక్రవారం మేస్త్రి సంఘాల రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కమల ఐలయ్య ఆదేశాల మేరకు అస్బెస్ట్ అస్ కాలనీ సంఘం అధ్యక్షుడు పి బాలాజీ, ఆల్విన్ కాలనీ సంఘం అధ్యక్షుడు అంకమ్మరాజు, జగద్గిరిగుట్ట సంఘం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి లతోపాటు భవన నిర్మాణ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో గుబురు గుట్ట నుండి జగద్గిరిగుట్ట బస్టాండ్ వరకి కాలినడకన ర్యాలీని నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కార్మికులు వాళ్ల రేట్లు పెంచడం గురించి ఆలోచించకుండా తాపీ మేస్త్రీలను తోటి కార్మికులు అని ఆలోచించకుండా అవహేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తాపీ మేస్త్రీలు మా ఆత్మగౌరవం దెబ్బతిన్నదని అందుకే మేము పనులు బందు పెడుతున్నామని తెలిపారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ మమ్మల్ని ఎక్కడైతే అవహేళనగా మాట్లాడారో అక్కడే క్షమాపణ చెప్పకపోతే ఎన్ని రోజులైనా సరే పనుల్లోకి వెళ్లకుండా ఉంటామని వారిని హెచ్చరించారు. కార్మికులారా ఏకం కావాలి అనే ఒక నినాదం మర్చిపోయి కార్మికులను కొందరు శక్తులు విడదీయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అస్బెస్ట్ అస్ కాలనీ భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్వైజర్ బుల్లెట్ రాజు, కార్యదర్శి శ్రీనివాస్, నరసింహ, మునీశ్వర్, రాంబాబు, శివకుమార్, ఇబ్రాయిల్, ఎండి యూసుఫ్, మాధవరావు, గుంటూరు శ్రీనివాస్, శేఖర్, టి కృష్ణ తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలన ఆదర్శనీయం

**- సుపరిపాలనపై బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం**
**- కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరణ**



**తాండూరు జూన్ 12 ప్రజా జ్యోతి :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాటు దేశ ప్రజలకు అందించిన సుపారీపాలన విజయవంతంగా పూర్తి చేయడంతో ప్రధాని సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం కోసం దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు అనేక కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరుగుతుంది అని చెప్పారు. దేశ ప్రజలకు నిర్విరామంగా 12 సంవత్సరాలపాటు సేవలందించిన భావి భారత ప్రధాని నరేంద్ర మోడీ చారిత్రాత్మకమైన మైలురాయిని దాటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ గాజుల శాంతు కుమార్, సీనియర్ నాయకుడు బంటారం భద్రేశ్వర్, తాండూరు పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ నాగారం మల్లేశం, శ్రీకాంత్, నాయకులు మోత్కుపల్లి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ, బబ్లు తదితరులు ఉన్నారు.

## మాట ఇచ్చాను..చేసి చూపించాను ఊరు అభివృద్ధే నా లక్ష్యం

**- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్**
**- పెంజర్లలో బోరు మోటర్ ఏర్పాటు**



**కొత్తూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి) :** మాట ఇచ్చాను..చేసి చూపించాను ఊరు అభివృద్ధే నా లక్ష్యం అని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు.శుక్రవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధుల నుండి నూతన బోర్ మోటర్ ను సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తుల నుండి కాలనీలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న వెంటనే మోటార్ బిగించినట్లు సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకన పల్లి సహదేవ్,అశోక్, సిబ్బంది అజ్జు, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది కలిగించవద్దు

**- వర్షాకాల దృష్ట్యా..కొత్తూరు అండర్ పాస్‌ను పరిశీలించిన ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ**
**- మరో అదనంగా రెండు మోటార్లు ఏర్పాటు చేయాలి**



**కొత్తూర్ జూన్ 12 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో అండర్ పాస్ లో నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ సూచించారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీలో అండర్ పాస్ ను ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ పరిశీలించి షాద్ నగర్ టోల్ ప్లాజా ప్రాజెక్టు మేనేజర్ విశ్వనాథ్ రాజుకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ.. వర్షాకాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్పాస్ లో నీరు నిలవకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ విశ్వనాథరాజు మాట్లాడుతూ..ఆల్రెడీ 40 హెచ్ పి మోటార్ తో నీరు తొలగిస్తున్నామని చెప్పారు. మరో అదనంగా 20 హెచ్పి మోటర్ ఏర్పాటు చేసి తొందరగా నీరును తొలగించి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాఫిక్ డిసిపి శివం ఉపాధ్యాయ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ శంకరయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

కరీంనగర్ బ్యూరో, జూన్ 12( ప్రజాజ్యోతి )
బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చిత్ర మిశ్రా పిలుపునిచ్చారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక



దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కార్మిక శాఖ రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 ఏళ్లలో పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారు పాఠశాలకు వెళ్లి చదువుకునేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. బాల కార్మికులు కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కోలా ప్రసాద్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటరమణ పాల్గొన్నారు.

## జగిత్యాలలో అగ్నిప్రమాదం దగ్ధమైన ఇల్లు

జగిత్యాల టౌన్, జూన్ 12 (ప్రజాజ్యోతి):
జగిత్యాల పట్టణంలోని మోచి బజార్‌లో శుక్రవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు తెలిపిన



వివరాల ప్రకారం, కుట్టు మిషన్ పనులు చేసుకునే గంగారాం అనే వ్యక్తి నివాసంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే మంటలు ఇంటి మొత్తం వ్యాపించడంతో ఇంట్లోని గృహోపకరణాలు, ఇతర సామగ్రి పూర్తిగా కాలి బూడిదయ్యాయి. స్థానికుల సమాచారంతో వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది, సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## క్యాన్సర్‌పై మనోధైర్యమే గొప్ప ఆయుధం

యశోద ఆసుపత్రి ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్

కరీంనగర్ టౌన్,జూన్ 12( ప్రజాజ్యోతి )
క్యాన్సర్‌ను జయించడంలో వైద్య చికిత్సతో పాటు రోగిలో ఉండే మనోధైర్యం అత్యంత కీలకమని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ అన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.యశోద ఆసుపత్రి రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో దేశంలోనే తొలిసారిగా




అత్యాధునిక 'హైపర్‌సైట్' సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ సదుపాయం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉందని పేర్కొన్నారు.ఈ సాంకేతికత ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతాన్ని అత్యంత ఖచ్చితంగా గుర్తించి, ఆ భాగానికే కిరణ చికిత్స అందించడంతో ఆరోగ్యకరమైన అవయవాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని వివరించారు.క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఆసుపత్రి తరపున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైపర్‌సైట్ సాంకేతికతతో ఇప్పటికే పలువురు రోగులకు విజయవంతంగా చికిత్స అందించామని తెలిపారు.కరీంనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు శ్రీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టి సమావేశాన్ని విజయవంతం చేయండి

- ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్

రామగిరి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :
సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది, మెడికల్ పరీక్షలు పూర్తిచేసి నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 400 మంది అభ్యర్థులకు శుభవార్త అందనున్న నేపథ్యంలో, శనివారం శ్రీరాంపూర్‌లో నిర్వహించనున్న



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సభలో కారుణ్య నియామకాల అభ్యర్థులకు నియామక పత్రాల జారీ, మెడికల్ బోర్డు పునఃప్రారంభం, కార్మికుల సొంతింటి కల సాకారం, పెర్క్స్‌పై ఐటీ మాఫీ, మారుపేర్ల మార్పు తదితర పెండింగ్ సమస్యల పరిష్కారంపై కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావుతో పాటు కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధులు హాజరుకానున్న ఈ సమావేశానికి సింగరేణి కార్మికులు, కారుణ్య నియామకాల అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## సద్ది తెచ్చుకుని... స్థానికులతో కలిసి...

- బువ్వ తింటూ... టిఫిన్ బైఠక్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరిన కేంద్ర మంత్రి
- ఎంపీ అయ్యాక సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడి
- "స్వచ్ఛ పాఠశాల" పేరిట నేడు ఆయా పాఠశాలను క్లీన్ చేసేందుకు సిద్ధమైన కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు

చిగురుమామిడి/జూన్ 12, ప్రజా జ్యోతి, కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, శుక్ర వారం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ఉన్నత పాఠశాలను సందర్శించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బైఠక్" నిర్వహించారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు, కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా





రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు. పేదల చదవుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు. అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు. ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ... ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని, పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ.5 లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ.20 లక్షల సాయం చేస్తానని తెలిపారు. తొలి విడతగా రూ.10 లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు. స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు. ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థుందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు. మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ని అభినందించారు. మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లేపు సంపత్, వార్డు సభ్యులు, బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిఫిన్ బైఠక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు

ముస్తాబాద్, జూన్ 12 ( ప్రజా జ్యోతి):
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, గౌరవ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన "మనబడి – మన బాధ్యత" (స్వచ్ఛ పాఠశాల) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో "టిఫిన్ బైఠక్" కార్యక్రమాన్ని బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో దేశంలో విద్య, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత లభిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.
గౌరవ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గత సంవత్సరం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సుమారు 20 వేల సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. అలాగే పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను సైతం తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించడం విద్యార్థుల పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.
ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు.
విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించేందుకు బండి సంజయ్ కుమార్ ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.
అలాగే "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం ద్వారా పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత



లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ , ఆవునూరు గ్రామ సర్పంచ్ శ్రీ నక్కదాసరి రవి , పోతుగల్ గ్రామ ఉపసర్పంచ్ శ్రీ కోలా కృష్ణ గౌడ్ , బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లీశ్వరి , గోపి , బీజేపీ సీనియర్ నాయకులు చిగురు వెంకన్న, శ్రీనివాసరావు, వరి వెంకటేష్, పొన్నం అనిల్, వేణు, బాద నరేష్, రాజేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడపట్టణంలోపారిశుద్ధ్య పరిస్థితులపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆకస్మిక తనిఖీ

వేములవాడ,జూన్,12:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ,



డ్రైనేజీ వ్యవస్థ, అక్రమ చెత్త డంపింగ్ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ఉదయం సంయుక్తంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట, కాలువల సమీపంలో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, మురుగు నీటి ప్రవాహం తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, మురుగు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రోడ్ల పక్కన అక్రమంగా నిర్మాణ వ్యర్థాలు, చెత్త వేస్తున్న ప్రాంతాలను గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రజలు కూడా సహకరించాలని, చెత్తను నిర్దేశిత ప్రాంతాల్లోనే వేయాలని విజ్ఞప్తి చేశారు.
పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నామని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని చైర్మన్ తెలిపారు. ఈ తనిఖీలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపుతో మనబడి మన బాధ్యత కార్యక్రమం

వేములవాడ,జూన్,12:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణంలో శుక్ర వారం రోజున వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో కర్మీనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు తిప్పాపురం హైస్కూల్లో బిజెపి పట్టణ





శాఖ ఆధ్వర్యంలో మొదటగా టిఫిన్ బైటక్ ఏర్పాటు చేసుకొని స్కూలు పరిసరాలను శుభ్రపరిచారు తర్వాత క్లాస్ రూంలను శుభ్రపరచి నీటితో కడగడం జరిగింది
ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం తిప్పాపురం స్కూల్లో నిర్వహించడం జరిగింది అన్నారు
బండి సంజయ్ సారథ్యంలో గత సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి పిల్లలకు ఏకకాలంలో సైకిల్ పంపిణీ ఎగ్జామ్ ఫీజులు కూడా చెల్లించడం జరుగుతుందని అన్నారు
కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ మాట్లాడుతూ మా వార్డు పరిధిలోని ప్రభుత్వ పాఠశాల శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకరం చుట్టడం చాలా ఆనందంగా ఉంది అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు
కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ మాట్లాడుతూ దేశంలో ఏ పార్లమెంట్ పరిధిలో జరగని అభివృద్ధి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో జరుపుతూ బీద ప్రజలకు ఎప్పటికీ ఏదో ఒక సాయం అందించే కేంద్రమంత్రి బండి సంజయ్ సూచనల మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించడం అలాగే స్కూల్ పిల్లలకు కూడా సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ యువ మోర్చా రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్ జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమాన్లు రేగుల శ్రీకాంత్ మామిళ్ళ లక్ష్మీరాజ్యం చిక్కుడు మల్లేశం వాసం మల్లేశం బిల్ల కృష్ణ నామాల శేఖర్ వివేక్ రెడ్డి నేరెళ్ల సాయి అన్నం నరసయ్య జగన్నాథం శ్రీను,కిరణ్ మొక్షిత్ పట్టణ కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదిరా వద్ద ఇసుక ట్రాక్టర్ బోల్తా....డ్రైవర్ క్షేమం.....

ఎల్లారెడ్డిపేట జూన్ 12 ప్రజా జ్యోతి
ఎల్లారెడ్డిపేట మండలం లో పదిర లో ఉదయం 11 గంటలకు ప్రాంతంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటన నుండి ట్రాక్టర్ డ్రైవర్ స్వామి ప్రాణాలతో క్షేమంగా బయటపడ్డాడు. ఇసుకను ఎల్లారెడ్డిపేటకు తరలిస్తున్న హరిదాస్ నగర్ వద్ద స్టీరింగ్ పట్టుకుని వన్ సైడ్ గుంజడంతో ట్రాక్టర్ బోల్తా పడింది అని ట్రాక్టర్ యజమాని మహేందర్ రెడ్డి అన్నారు. పల్టీ కొట్టి ట్రాక్టర్లు ఇసుక ట్రాలీ జెసిబి సహాయంతో పైకి ఎత్తారు, అనంతరం అ ట్రాక్టర్ను పోలీసులు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ రాహుల్ రెడ్డితెలిపారు.



## ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ హైస్కూల్లో టిఫిన్ బైటక్ కార్యక్రమం

ఇల్లంతకుంట జూన్ 12(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ హైస్కూల్లో శుక్రవారం రోజు టిఫిన్ బైటక్ కార్యక్రమాం నిర్వహించారు ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ హాజరైనారు ఈ సందర్భంగా దేశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రియతమ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాలు పాలన సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు రేపటి స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాలలో టిఫిన్ బైటక్ నిర్వహించి బి జే పి నాయకులు కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఓరెమ్ భార్గవ్ రెడ్డి చిట్యాల శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు బుట్టి మోహన్ నాయకులు సుధ గోని సంతోష్ ఎర్రం మధు సారుగు శ్రీనివాస్ కుస దేవయ్య చిలువేరు రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని విమర్శించే స్థాయి మీకు లేదు

చొప్పదండి, జూన్ 12 (ప్రజా జ్యోతి):
గురువారం జరిగిన భారాస నియోజకవర్గ స్థాయి సమావేశంలో చర్చించాల్సిన అంశాలను పక్కన పెట్టి వ్యక్తిగత విషయాలను ప్రస్తావించడం బి ఆర్ఎస్ నాయకుల మానసిక పరిపక్వత స్థితిని సూచిస్తుందని చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఆయన శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హుజురాబాద్ భారాస ఎమ్మెల్యే ఓటు వేయకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని నియోజకవర్గ ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు వేయించుకున్న పాడి కౌశిక్ రెడ్డి లాంటి నాయకుల కింద పని చేసే ఏనుగు రవీందర్ రెడ్డి ఇవాళ మేడిపల్లి సత్యం ని విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. ఎన్నికల ప్రచారం లో నియోజక వర్గ సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా రెండు సార్లు గెలుపు దరి చేరకున్న, నిత్యం ప్రజా క్షేత్రంలో ఉన్న తనను గెలిపించాలని కోరుతూ భావోద్వేగానికి గురై ఆయన మాట్లాడిన మాటలను అవహేళన చేస్తూ బీఆరెస్ పార్టీ మీటింగ్ లో ఏనుగు రవీందర్ రెడ్డి కించపరిచేలా మాట్లాడడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. మందిది అయితే మంగళవారం మనది అయితే సోమవారం అన్న ధోరణి బీఆరెస్ నాయకుల్లో స్పష్టంగా



కనిపిస్తుందని, లారీల కొరత ఏర్పడి వడ్ల కొనుగోళ్ళ విషయంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే స్వయంగా లారీలను వడ్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే అనుభవజ్ఞుడు, రైతు పక్షపాతి అని చెప్పుకునే సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి కూడా విమర్శించడం వారి విజ్ఞతకు వదిలేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నోసార్లు అవినీతి పరుడని విమర్శించిన జీవన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ని గెలిపిస్తా అంటుంటే చొప్పదండి ప్రజలు నవ్వుకుంటున్న విషయం గమనిస్తే బాగుంటుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధికి, ఆయన పడుతున్న కష్టానికి కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మారిపోయిందని అన్నారు. సుంకె రవిశంకర్ ని ఎంత లేపాలని చూసినా, అది వృధా ప్రయాసగా మాత్రమే మిగులుతుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి చురకలు అంటించారు.

# జలగం సేవలు రాష్ట్రానికి ఆదర్శం రెహానా కమల్





సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి)
స్వర్గీయ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 27వ వర్ధంతి సందర్భంగా పట్టణ శివారులోని జేవియర్ పార్క్ ఆవరణలో ఆయన వర్ధంతి వేడుకలను శుక్రవారం ఏర్పాటు చేశారు. సత్తుపల్లి సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత హాజరైనారు. ఆయన వర్ధంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా అభివృద్ధికి కోసం ఎంతో కృషి చేశారని, అప్పట్లో జలగం జిల్లా అని పేరుతో పిలిచేవారని, అభివృద్ధికి కేరాఫ్ జలగం అని ఆయన చేసిన సేవలను తెలియజేశారు. ఏ ప్రభుత్వ కార్యాలయాలు చూసినా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆయన తీసుకొచ్చిన ఘనత, భద్రాచలం రాములవారి ఆలయాన్ని భవిష్యత్తులో విడిపోతే ఆంధ్రాకు వెళ్ళిపోతుంది అనే ఉద్దేశంతో తెలంగాణలో నిర్మించటం ఆయన శైలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, ఉడతనేని అప్పారావు, రాము,జలగం అభిమానులు, పుల్లయ్య, ఇమ్మినేని ప్రసాద్, ఐ శ్రీను, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

### ఇంటర్ ఫలితాలలో
# గంగారం విద్యార్థికి స్టేట్ 2వ ర్యాంక్

● విద్యార్థికి అభినందనలు తెలిపిన మధుబాబు



సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి)
పట్టణంలోని శ్రీవాణి మహిళల జూనియర్ కళాశాలకు చెందిన గంగారం విద్యార్థి షేక్ నాగుల్ మీరా వారి కుమార్తె నసీమాకు గురువారం ప్రకటించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బెటర్మెంట్ ఫలితాలలో 2వ ర్యాంక్ సాధించింది. ముందుగా ప్రకటించిన ఫలితాలలో 500 మార్కులకు గాను 465 మార్కులు ఎంపీసీ సంపాదించగా, బెటర్మెంట్ రాసి 468 మార్కులు సంపాదించడంతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించింది. ఈ విధంగా ర్యాంకు సాధించిన చదువుల తల్లిని, చరవాణి లో అభినందించారు. ఇంకా మంచిగా చదివి, సమాజానికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని, అండగా నేను ఉంటానని అభయమిచ్చారు.

### నేడు ఎంఆర్ గార్డెన్‌లో
# నియోజకవర్గ బూత్ లెవెల్ సమావేశం



సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి)
నేడు నియోజకవర్గ బూత్ లెవెల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. శనివారం నియోజకవర్గ సభ్యులు, ఐదు మండలాల సత్తుపల్లి, కల్లూరు,తల్లాడ, పెనుబల్లి, వేంసూర్ గ్రామ,పట్టణ, కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు, సర్పంచ్ లు అందరికీ శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సిద్ధారం రోడ్లో గల ఎం.ఆర్ గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేయుచున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ హాజరవుతున్నారు కాబట్టి, ప్రతి ఒక్కరూ సమావేశానికి హాజరై,విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ ఫైళ్లు త్వరగా విడుదల చేయండి

● ఎమ్మెల్యే మట్టా రాగమయి



సత్తుపల్లి జూన్12(ప్రజా జ్యోతి)
సత్తుపల్లి నియోజకవర్గంలో గల సీఎంఆర్ఎఫ్ పెండింగ్ ఫైళ్ల పై ప్రత్యేక దృష్టి సారించి,త్వరితగతిన బాధితులకు చెక్కులు పంపిణీ చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంలో ఆమె నియోజకవర్గానికి సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. రీ వ్యాలిడేషన్ చేసి త్వరితగతన చెక్కుల పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.

# కేరళ తరహాలో 14 రకాల సరుకులు ఇవ్వాలి

– రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి – కల్లూరు సబ్ కలెక్టరేట్ ఎదుట ఐద్వా ధర్నా

కల్లూరు, జూన్ 12 : ప్రజా జ్యోతి
నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఐద్వా సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి నాయకురాలు తన్నీరు కృష్ణవేణి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో అమలవుతున్న తరహాలోనే తెలంగాణలో కూడా రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ సరుకులు తగ్గించేందుకే ప్రభుత్వం బోగస్ కార్డుల సాకు చూపుతోందని వారు విమర్శించారు. నిత్యవసర సరుకులు అందించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. యుద్ధం పేరుతో కేంద్ర ప్రభుత్వం పేదలపై వారాలు మోపుతూ, ధనికులకు విమాన విమాన ఇంధనాల ధరలు తగ్గిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరను తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. గృహ జ్యోతి పథకం ద్వారా ఏడాదికి 12 గ్యాస్ సిలిండర్లు తగ్గకుండా ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భూమిలేని వారికి భూ పంచాలి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ అధ్యక్షురాలు రత్నకుమారి, సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, కల్లూరు మండల అధ్యక్షురాలు బీరవల్లి తిరుమల, కరిష్మా, డివిజన్ కమిటీ సభ్యులు పుష్ప వల్లి, షేక్ జాన్ బి, షేక్ మౌలాబి, కుర్రారపు రాజేశ్వరి, క్రాంతి, భూలక్ష్మి, మాణిక్యం, సుజాత, శకుంతల, మరియమ్మ, ఆగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యను విస్మరిస్తున్న ప్రభుత్వం

● టీఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్
– 7 జీవోని రద్దు చేయాలి
● విద్యార్థులకు చెల్లించాల్సిన 11 వేల కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి



వైరా జూన్ 12 ప్రజా జ్యోతి
తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ, పరోక్షంగా ప్రైవేటు విద్యాలయాలను ప్రోత్సహిస్తుందని, తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద పెట్టుకొని 7జీవో ద్వారా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే 7జీఓ ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు విద్యార్థులకు బకాయి పడ్డ 11 వేల కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ఇవ్వకపోవడంతో, ప్రైవేట్ యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 27 వేల స్కూళ్ళు ఉన్న తెలంగాణలో, రేవంత్ ప్రభుత్వం 4వేలకి కుదించిందని ఫలితంగా, 3లక్షల మంది ఉపాధ్యాయులకు పని లేకుండా పోయిందన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను. ఎందుకు ఉపయోగిస్తారో చెప్పాలని, జగదీష్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రైవేట్ స్కూళ్ళ పైన, కాలేజీల పైన ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపైన పెనుభారాన్ని మోపుతున్నారని అన్నారు. గురుకులాల్లో డిగ్రీ సిలబస్ కన్ఫ్యూజన్లో ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇప్పటికీ 100 మంది గురుకులాల విద్యార్థులు చనిపోయారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం విద్యను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రాబోవు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి ఒచ్చి, కలవకుంట్ల కవితమ్మ ముఖ్యమంత్రి అయితే తెలంగాణలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని, పంచ జన్య పాలనలో భాగంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన ఉచిత విద్య అందిస్తామని జగదీష్ వివరించారు.

# ఓట్ల వేటలో 'కేంద్రం' దొంగదారి!

● కాంగ్రెస్ బలంగా ఉన్న చోట ఓట్ల తొలగింపునకు కుట్ర
● 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్' పేరిట లేపేసే ప్లాన్
● బీహార్, బెంగాల్ ఫార్ములాను ఇక్కడా ప్రయోగిస్తున్నారు
● కేంద్ర దర్యాప్తు సంస్థలతో ప్రతిపక్ష ప్రభుత్వాలపై దాడి
● పాలేరు 'బి.ఎల్.ఏ'ల శిక్షణ శిబిరంలో మంత్రి పొంగులేటి నిప్పులు





ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :
కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రతిపక్ష పార్టీలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధమైన కుట్రలకు తెరలేపిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా బీజేపీపాలితా ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో అప్రజాస్వామిక పాలన సాగుతోందని మండిపడ్డారు. టీపీసీసీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఏ) అవగాహన శిక్షణ శిబిరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట క్రాస్ రోడ్డులో గల పీవీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి.. కేంద్ర ప్రభుత్వ వైఖరిని, బీజేపీ రాజకీయ వ్యూహాలను ఎండగడుతూ సుదీర్ఘంగా ప్రసంగించారు.

**ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం.. దొంగదారి చర్య!.**

కేంద్ర ప్రభుత్వం చట్టం రూపంలో తీసుకువచ్చిన 'ఎస్ఐఆర్' ఒక పెద్ద భూతం లాంటిదని, ఇది ముమ్మాటికీ దొంగదారి చర్యేనని మంత్రి విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో, ఎక్కడైతే మనకు ఓట్లు ఎక్కువగా ఉన్నాయో.. అక్కడ ఒక పద్ధతి ప్రకారం దాదాపు 30 నుంచి 35 శాతం ఓట్లను 'ఫేక్ ఓట్లు'గా చిత్రీకరించి, వాటిని జాబితా నుంచి తొలగించేందుకు కేంద్రం పెద్ద కుట్ర చేస్తోంది. ఓటరు వయస్సులో స్వల్ప తేడాలున్నా, పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్ (రావుకు బదులు రెడ్డి, హుస్సేన్ బదులు శ్రీ అని పడటం) ఉన్నా.. వాటన్నింటినీ వంకగా చూపి ఓట్లను లేపేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే బీహార్, వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో ఈ పద్ధతిని ప్రయోగించి సక్సెస్ అయ్యారు. అదే ఫార్ములాను ఇప్పుడు తెలంగాణలోనూ ప్రయోగించాలని చూస్తున్నారు. దీన్ని కాంగ్రెస్ సైనికులు గట్టిగా తిప్పికొట్టాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

**నిన్న ఓట్లు.. నేడు ఏకంగా సీట్లే దొంగిలిస్తున్నారు!.**

రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ఉదంతాన్ని మంత్రి పొంగులేటి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "మీనాక్షి నటరాజన్ గారికి కావలసిన ఓట్ల కంటే 11 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ కేవలం ఒక పాత ఎఫ్ఐఆర్ కాగితాన్ని సాకుగా చూపి, ఎన్నికల అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి అక్రమంగా ఆమె నామినేషన్‌ను తిరస్కరింపజేశారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన ఒక రాజ్యసభ స్థానాన్ని వాళ్ళు దొంగిలించారు. నిన్నటి వరకు ఓట్లను దొంగిలించిన వాళ్ళు.. ఈరోజు ఏకంగా సీట్లనే దొంగిలించే దుస్థితికి కేంద్ర ప్రభుత్వం దిగజారింది" అని నిప్పులు చెరిగారు.

**సీబీఐ, ఈడీలతో బెదిరింపు రాజకీయాలు..**

బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం దేశంలోని ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థలను వేట కుక్కల్లా వాడుకుంటోందని మంత్రి తీవ్రంగా ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న సీబీఐ , ఈడీ , ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను అడ్డం పెట్టుకుని, వేరే పార్టీల తరఫున గెలిచిన ప్రజాప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఆయా రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను కూల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని, భారతదేశంలో ఎక్కడ బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్నా ఇదే రకమైన దుర్మార్గపు పరిపాలన సాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రతి ఓటూ కాంక్రీట్ గోడ కావాలి..**

జూన్ 25 నుంచి జూలై 24 వరకు నెల రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు నిర్వహించే 'ఓట్ మ్యాపింగ్' ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. "ఉద్యోగాలు, చదువుల రీత్యా ఖమ్మం, హైదరాబాద్‌లలో ఉండే మన వాళ్ళు అధికారులు వచ్చినప్పుడు ఊర్లో లేరనే సాకుతో ఓట్లు తొలగించే ప్రమాదం ఉంది. అధికారులు వచ్చే ముందే గ్రామంలో చాటింపు వేయించి వేరే ఊర్లలో ఉన్న మన ఓటర్లను రప్పించి ఓటు కాపాడుకోవాలి. మనకు దొంగ ఓట్లు అవసరం లేదు.. మనకున్న జనాదరణతో ప్రతి ఓటునూ ఒక కాంక్రీట్ గోడ లాగా కాపాడుకోవాలి" అని స్పష్టం చేశారు. దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కాబోయే ప్రధానమంత్రి, మన నాయకుడు రాహుల్ గాంధీకి కార్యకర్తలంతా సైనికుల్లా అండగా నిలబడాలని, ఈ అక్రమ ఎస్ఐఆర్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, పీసీసీ ప్రతినిధి సుధాకర్, ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్, ఏదులాపురం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, 291 బూత్‌ల బి.ఎల్.ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మామిడి పచ్చడికి ధరాఘాతం






● రూ. 25 నుండి రూ. 35 ధర పలుకుతున్న కాయ
● నిల్వ పచ్చడి తగ్గించుకుంటున్న కుటుంబాలు
● కాయలు.. సరుకుల ధరలు భారం
● తగ్గిన మామిడి దిగుబడి!

ఇల్లందు, జూన్ 12 (ప్రజా జ్యోతి)
వేసవి వచ్చిందంటే మామిడి కాయ రుచులు నోరూరిస్తాయి. నిల్వ పచ్చళ్ళు తయారీలో ప్రతి ఇంట్లో మహిళలు బిజీగా మారిపోతారు. ప్రాంతాల పచ్చళ్ళకు రకరకాల పేర్లు ఉన్నా.. మామిడి కాయ పచ్చడి అంటే అందరికి ఇష్టమే...భోజనం చేసే సమయంలో అంచుకు మామిడి తొక్కు ఉంటే ఆ రుచే వేరుగా ఉంటుంది. కానీ అడపా దడపా కురిసిన వర్షాల వల్ల ఈసారి మామిడి దిగుబడి కొంతమేర తగ్గింది. దీంతో మామిడి కాయల ధరలు పెరిగాయి. మరో వైపు అవకాయ తయారీకి అవసరమయ్యే నూనెలు, ఇతర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో జనం పచ్చడి నెలలు తగ్గించుకుంటున్నారు... మామిడి కాయలను ముక్కలు చేయించుకోవడం, అందుకు కావాల్సిన సరుకుల కొనుగోళ్లతో మార్కెట్ కళకళలాడుతున్నా నిల్వ పచ్చడి కావాల్సిన సరుకుల ధరలు చూసి జనం అనేదన చెందుతున్నారు. ఏటా 5 కిలోల వరకు నిల్వ పచ్చడి చేసుకునే వారు కొంత మేరకు తగ్గించుకున్నారు. భయపెడుతున్న ధరలు పచ్చళ్ళ సీజన్ లో ఈసారి మామిడికాయలతో పాటు అందులో కావాల్సిన వస్తువుల ధరలు భయపెడుతున్నాయి. చిన్న సైజు పచ్చడి మామిడికాయ రూ.25, కాస్త పెద్ద కాయ రూ.35 పలుకుతుంది. పొరుగు పచ్చడికి ఉపయోగించే కాయ రూ.40 నుంచి రూ.50 వరకు అమ్ముతున్నారు. పచ్చడి తయారీకి అవసరమయ్యే మంచి పల్లి నూనె లీటర్ ప్యాకెట్ 180 నుంచి రూ. 200, నువ్వుల నూనె కిలో రూ.400, కారంపొడి కిలో సాధారణ రకం రూ.340 ఉండగా, పచ్చళ్ళకు వాడే రకం కిలో రూ.800 ఉంది. మెంతి పొడి కిలో రూ. 200, ఆవాలు కిలో రూ.150, జీలకర్ర కిలో రూ.400 ఉన్నాయి.

**విదేశాలకు పచ్చళ్ళు..**

జిల్లా నుంచి విదేశాల్లో ఉన్న తమ కుటుంబ సభ్యులకు కూడా మామిడి పచ్చడిని తయారు చేసి పంపిస్తుంటారు. అక్కడ ఉన్న వారు కూడా ఎంతో ఇష్టాన్ని కనబరుస్తారు. విదేశాలకు పంపించడానికి ప్రత్యేకంగా పచ్చడి తయారు చేసి ఇచ్చే వారికి కూడా ఈ సీజన్ లో ఉపాధి లభిస్తుంది. మామిడికాయ పచ్చడిపై కొన్ని అపోహలు ఉన్నా ఆరోగ్యానికి ఎంతో మంచిది. రోజు తగిన మోతాదులో పచ్చడి తింటే జీర్ణశక్తి పెరగడంతో పాటు మనిషి చలాకీగా ఉంటాడని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఆవాలు లేకుండా మామిడి పచ్చడి ఉండదు. అవాలకు ఉన్న గుణం జీర్ణశక్తిని పెంచుతుంది. జలుబు రాకుండా చేస్తుంది. శరీరంలోని నీరసాన్ని పోగొట్టి ఆకలిని పుట్టిస్తుంది. మెంతులు అవకాయలో కలవడంతో శరీరానికి చలువ చేస్తుంది. మెంతులకు ఉన్న శక్తి మధుమేహ వ్యాధిని కూడా నివారిస్తుంది. మామిడి కాయలో 37 కాలరీల శక్తి, విటమిన్ ఏ, సీ తో పాటు సోడియం అధికంగా ఉంటుంది, కొలెస్ట్రాల్ లేకపోవడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హాని కలుగదు. ఇక కప్పు మామిడి పచ్చడిలో కొవ్వు 9 గ్రాములు, కార్బో హైడ్రేడ్ 3 గ్రాములు, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.

**మామిడి పచ్చడి తయారీ ఇలా..**

పచ్చళ్ళలో అగ్ర స్థానం మామిడిది. వేసవికాలంలో ఎవరి ఇంట్లోనైనా మామిడి పచ్చడి గుమగుమలు వేదజల్లుతాయి. మార్కెట్ లో మంచి రకం మామిడి కాయలను తీసుకొని వాటిని శుభ్రంగా కడిగి ముక్కలుగా చేయాలి. సరైనా మోతాజులో ఉప్పు, కారం, ఆవాల పొడి, జీలకర్ర, మెంతుల పొడి కలిపి ముక్కలకు పట్టించి ఉరబెడతారు. తర్వాత ఎల్లిపాయలు, ఆవాలు వేసి పోపు వేయాలి. ఇలా చేస్తే మామిడి పచ్చడి అయిపోతుంది. ఏదిఏమైనా మామిడి పచ్చడి లేని ఇల్లు ఉండదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూన్ 12: పిల్లలను నీటిలో పడేసి తండ్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేటలో చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన జి.కృష్ణకు (35),భార్య, కొడుకు రక్షిత్(8),



కూతురు అనన్య (6)ఉన్నారు.కృష్ణ ఏ పనిపాట లేకుండా మద్యం సేవిస్తూ కుటుంబాన్ని పట్టించుకునే వాడు కాదు.స్వంత గ్రామంలో బ్రతుకలేక కుటుంబంతో సహా హైదరాబాద్ వలసవెళ్లారు.అక్కడ కూడ భార్య మాత్రమే పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది.గురువారం కృష్ణ తన ఇద్దరు పిల్లలను తీసుకొని కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వద్దకు వెళ్ళాడు.కృష్ణ పిల్లలిద్దరికి బిర్యాని తినిపించి,నీటి ఒడ్డున వాళ్లతో ఆడుకున్నాడు. అనంతరం బోటులో చెరువు మధ్యలోకి తీసుకెళ్లి కొడుకు రక్షిత్(8),కూతురు అనన్య(6) లను నీటిలోకి తోసి తండ్రి కృష్ణ (35) ఆత్మహత్య చేసుకున్నాడు.ఒడ్డున ద్విచక్ర వాహనం చూసి ఇతరులు నిజాంసాగర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వాహనం ఆధారంగా మృతుడి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.పోలీసులు మృతదేహాలను వెలికితీసి పోస్ట్ మార్టం నిమిత్తం బాన్సువాడా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రతి నెలా అప్పు వాయిదాలు చెల్లించాలి

హత్నూర 12జూన్ (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని నస్తీపూర్ వెలుగు గ్రామైక్య సంఘం నెలవారీ సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈసమావేశంలో సిసి సావిత్రి మాట్లాడుతూ గ్రూప్ సభ్యులు తీసుకున్న అప్పు వాయిదాలు సకాలంలో చెల్లిస్తేనే తిరిగి కొత్త అప్పులు ఇవ్వడం జరిగి వృద్ధిలోకి వస్తారన్నారు.బకాయిలు పెడితే బ్యాంకు కొత్త రుణాలు ఇవ్వకపోతే వడ్డీ లేని రుణాలను పొందే అవకాశం కోల్పోయి ప్రైవేటు అప్పులతో చాలా నష్టపోతారన్నారు. ఈసమావేశంలో నస్తీపూర్ గ్రామ సచివాలయం మాస నివేదిక విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం కార్యదర్శి సుజాతా, వార్డు సభ్యులు ఎల్లమ్మ, మౌనిక,సిసి సావిత్రి,విఒఎ ప్రవీణ్, గ్రూప్ లీడర్లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు రెండు రోజుల విజ్ఞాన యాత్ర

### ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ తోటల సందర్శనకు రైతుల బృందం

సంగారెడ్డి,(ప్రజా జ్యోతి) జూన్ 12: రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన పెంపొందించి, శాస్త్రీయ సాగు పద్ధతులను ప్రోత్సహించేందుకు జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతుల కు రెండు రోజుల ఆయిల్ పామ్ విజ్ఞాన యాత్రను గురువారం అడిషనల్ కలెక్టర్ సంగీత జెండా ఊపి ప్రారంభించారు. జాతీయ ఆయిల్ పామ్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ విజ్ఞాన యాత్రకు సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి గల 22 మంది రైతులను ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలోని ఆయిల్ పామ్ తోటల సందర్శనకు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ సహకారంతో తీసుకెళ్లినట్లు జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర తెలిపారు . జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ సంగీత రైతుల బృందం విజ్ఞాన యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే



లాభదాయక పంట అని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ముందుకు రావాలని సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ విజ్ఞాన యాత్రలో రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రత్యక్షంగా సందర్శించి సాగు విధానాలు, నాణ్యమైన మొక్కల పెంపకం, తోటల నిర్వహణ, ఎరువుల యాజమాన్యం, నీటి వినియోగ పద్ధతులు, పంట దిగుబడులు, కోత అనంతర నిర్వహణ, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్ అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన పొందనున్నట్లు తెలిపారు. అదేవిధంగా, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులతో ముఖాముఖి సమావేశమై వారు అనుసరిస్తున్న సాగు పద్ధతులు, పంట ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదుర్కొన్న సవాళ్లు మరియు వాటి పరిష్కార మార్గాలపై ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై మరింత అవగాహన పెరిగి, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టేందుకు ప్రోత్సాహం లభిస్తుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారులు, గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### గ్లోబల్ లాజిస్టిక్స్ డెస్టినేషన్‌గా

# తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. లాజిస్టిక్స్ రంగంలో భవిష్యత్ అవకాశాలపై సదస్సు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో కీలక రంగంగా లాజిస్టిక్స్‌ను ప్రభుత్వం గుర్తించిందన్నారు. లాజిస్టిక్స్ పాలసీ 2.0 ద్వారా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మెగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, డ్రై పోర్టుల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. బాండెడ్ వేర్ హౌజింగ్ లాజిస్టిక్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఏఐ సైబర్ సెక్యూరిటీ మెషీన్ లెర్నింగ్ వినియోగానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపైనా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.



# రేవంత్ నియంతపాలనకు రోజులు దగ్గర పడ్డాయి

మొదటిపేజీ తరువాయి..

అదే జరగబోతోందని అన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. . సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని, కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఆపి రైతుబంధు నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతుబంధు ఇచ్చారని.. ఇప్పుడు సీఎం రేవంత్‌కు ఏమైందని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. రెండోసారి మూడు ఎకరాలకు, మూడోసారి రెండెకరాలకే ఇచ్చారు. మొత్తం రూ.20వేల కోట్లు ఎగ్గొట్టి రుణమాఫీ చేశామని చెబుతున్నారు. కేసీఆర్ క్రమం తప్పకుండా రైతుబంధు ఇచ్చారు. 45 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు గతంలో సిద్దిపేటలో సీఎం రేవంత్ ప్రకటించారు. 65 రోజులు పూర్తయినా ఇంకా పడలేదు. దేశవ్యాప్తంగా ప్రశంసలందుకున్న రైతు బీమా పథకం కూడా బంద్ అయింది. ఎల్ఐసీకి ప్రభుత్వం ప్రీమియం చెల్లించక పోవడంతో ఆ పథకం నిలిచిపోయింది. రైతు చనిపోతే ఆ కుటుంబానికి అందాల్సిన బీమా కూడా రావడం లేదు. ఎరువులకూ ఇబ్బందులు తప్పడం లేదు. వడ్లు, మక్కలు విక్రయానికి రైతులు పడిగాపులు కాశారు. సంచులు చెదలు పట్టినా వడ్లు కొనే పరిస్థితి లేకుండా పోయింది. 24 గంటల ఉచిత కరెంటూ పోయింది. కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారు. రైతులు ఆ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ.2,500, రూ.4వేల చొప్పున పింఛను ఇవ్వడం లేదు. ప్రభుత్వ సొమ్ము రూ.100 కోట్లతో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మించుకున్నారు. అందాల పోటీలు, ఫుట్‌బాల్ సోకులకు నిధులు ఉంటాయి కానీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, రైతుబీమాకు ఉండవా? రైతులకు డబ్బు ఇచ్చేందుకు రేవంత్‌కు మనసు రావడం లేదు. ఆయనకు అధికారం మత్తెక్కింది. హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు కూడా రావు. మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీశ్‌రావు అన్నారు.



# ఆర్య వైశ్య లకు అండగా ఉంటా..

### ఆర్య వైశ్యులు రాజకీయంగా రాణించాల్సి ఉంది: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

### వైశ్యుల అభ్యున్నతి కోసం కృషి: మాజీ ఎంపీ టి జి వెంకటేష్

రంగారెడ్డి జూన్ 12 (ప్రజా జ్యోతి): ఆర్యవైశ్యులు రాజకీయంగా ముందుకు రావాలని, అన్ని విషయాల్లో వారికి అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్యుల సన్మాన కార్యక్రమం, ఆర్యవైశ్య మహాసభ కమిటీ ప్రమాణ స్వీకార



కార్యక్రమం ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సామ సరస్వతి గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ముందుకు రావాలని కోరారు. సభ అధ్యక్షులు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సభ్యత్వాలు ఉన్న ఏకైక మహాసభ ఆర్యవైశ్య మహాసభ అని అన్నారు. లక్ష అరవై వేల మంది ఆర్యవైశ్యులు శాశ్వత సభ్యులు ఉన్నారని ఈ రెండు సంవత్సరాల్లో రెండు లక్షల సభ్యత్వాలు చేసే బాధ్యత 34 జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు తీసుకోవాలని కోరారు. ఉప్పల్ బగాయత్తులో గత ప్రభుత్వం ఇచ్చిన ఐదు ఎకరాల స్థలంలో భవన నిర్మాణం, చింతల్ బస్తీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ చెందిన స్థలంలో భవన నిర్మాణం, తిరుపతిలో సత్రం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జ్ఞాపకార్థం నిరుపేద విద్యార్థుల కోసం కోటి రూపాయల నిధిని ఏర్పాటు చేసి స్కాలర్షిప్లను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆర్థికంగా సహకారం అందించాలన్నారు. మాజీ మంత్రి టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు . మాజీ ఎమ్మెల్యే బిగ్గల గణేష్ గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి అయిన ఉన్నట్లు తెలిపారు ఉప్పల్ బగాయత్తులో ఆర్యవైశ్యుల కోసం గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని



ఆయన కోరారు. ఒక్క సత్రాలు అన్నదానాలు కాదు రాజకీయంగా ఎదిగి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగే విధంగా కృషి చేయాలన్నారు. అంతకుముందు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాచం సత్యనారాయణ గుప్తా,

ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా కండ్లే మల్లికార్జున్, కోశాధికారిగా రేణిగుంట్ల గణేష్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల రామకృష్ణ ,అదనపు కార్యదర్శి ముక్తా శ్రీనివాస్ ,అడ్మినిస్టేటివ్ ఉపాధ్యక్షులు వంగెట్టి అశోక్ కుమార్ ,చీఫ్ కోఆర్డినేటర్ చింతల రవికుమార్ గుప్తా, రాజకీయ కమిటీ చైర్మన్ ఆగిరి వెంకటేష్ రాజకీయ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పద్మా రాము గుప్తా, ఉప్పల్ బగాయత్ భవనం నిర్మాణ కమిటీ చైర్మన్ పలబట్ల ఆనంద్ బాబు, తిరుపతి భవన నిర్మాణ కమిటీ చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర్ రావు ,చింతల్ బస్తి భవన నిర్మాణ కమిటీ చైర్మన్ విసనకర్ల చంద్రకుమార్, మహిళా కమిటీ చైర్మన్ గా భవాని, ప్రధాన కార్యదర్శిగా సామ్రాజ్యలక్ష్మి ,ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, ఈసీ మెంబర్లు, అనుబంధ సంస్థల చైర్మన్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గండే సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్ గుప్తా ,కోశాధికారి బద్రీనాథ్ గుప్తా ,వాసవి సేవా దళ్ అధ్యక్షులు బచ్చు మహేష్ గుప్తా, తెరెటిపల్లి శ్రీనివాస్ గుప్తా, రంగారెడ్డి జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కొండూరు రాధిక శ్రీకాంత్ గుప్త, నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, నీలా మధుసూదన్ గుప్తా, వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున వేలాదిమంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## 25 నుంచి ఇంటింటి సర్వే గణన

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సిఇఒ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి, అనర్హులను తొలగించి స్వచ్ఛమైన ఓటరు జాబితాను తయారు చేసేందుకే ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని చేపట్టిందని, దీనికి అన్ని రాజకీయ పార్టీల వారు రాష్ట్రంలో సజావుగా నిర్వహించేందుకు తమ సహాయసహకారాలు అందజేయాలని సిఇఒ




కోరారు. ఎస్ఐఆర్ పక్రియలో భాగంగా ఈనెల 25 నుండి జులై 24 వరకు ఇంటింటి సర్వే గణన ప్రారంభం కానునందున బిఎల్ఒలు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను అందిస్తారని, వీటిని పూరించే విషయంలో రాజకీయ పార్టీలు వారి బిఎల్ఎ ద్వారా సరైన విధంగా ఎన్యుమరేషన్ పక్రియను పూర్తి చేసేందుకు సహకారాలను అందించాలని, ఇందుకు సంబంధించి బిఎల్ఎలకు తగిన అవగాహన కల్పించాలని, ఎస్ఐఆర్ పై ప్రజలకు ఎలాంటి అపోహలు, అనుమానాలు కలుగకుండా ప్రజలకు తమవంతు బాధ్యతగా ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశంపై అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరిగే సమయంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్య తెలెత్తకుండా సహకరించాలని కోరారు.

## టిప్పర్ కిందపడి తల్లి మృతి

### కొడుకుకు తీవ్ర గాయాలు

రంగారెడ్డి,జూన్12(ప్రజాజ్యోతి): గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి చెందగా.. కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం బేకరి కంచకు చెందిన భారతమ్మ (45), ఆమె కొడుకు అఖిల్(16)తో కలిసి ద్విచక్ర వాహనంపై ఆకుల మైలారంలోని ఆసుపత్రికి వెళ్లి తిరిగి వస్తున్నారు. దారిలో ఎదురుగా వచ్చే మరో టిప్పర్‌కు దారి వదలడానికి టిప్పర్ డ్రైవర్ బ్రేక్ వేశాడు. బైక్‌పై వచ్చిన తల్లి, కుమారుడు టిప్పర్ వెనుక భాగంలో బైక్‌ని ఆపారు. ఇది గమనించని డ్రైవర్ టిప్పర్‌ని వెనక్కి తోలాడు. ఈ క్రమంలో భారతమ్మ టిప్పర్ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. అఖిల్ రెండు కాళ్లపై నుంచి టిప్పర్ చక్రం వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని హుటాహుటిన నగరంలోని ఆసుపత్రికి తరలించారు. అఖిల్ ఇటీవల పదో తరగతి పూర్తి చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ చెప్పారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967